వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 05, మే 2025 | 16 పేజీలు






## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్ష

16వ పేజీలో



16వ పేజీలో

### ములుగు ప్రజల దశాబ్దాల

# కల నెరవేర్చాం



- గ్రామ గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించాం
- హైటెక్ తరహాలో ఆరు నెలలో బస్టాండ్ ఏర్పాటు చేయడానికి చర్యలు
- ములుగు లో 4.80 కోట్లతో బస్ స్టేషన్‌కి శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క

ములుగు, మే 4, ప్రభాతవార్త :

ములుగు జిల్లా ప్రజల దశాబ్దాల కళ జిల్లా కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటుతో నెరవేర్చబోతున్నామని, హైటెక్ తరహాలో నూతన బస్టాండ్ ను ఆరు నెలల లోపు పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో , రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో కలిసి నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు.

## పక్కా ప్రణాళికాతో రెవెన్యూ సదస్సులను చేపట్టాలి

- రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

16 వ పేజీలో






















# భారత్‌ను పాకిస్తాన్ జాతీయులు వెంటనే విడిచిపోవాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు**

**పెద్దపల్లిలో పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



భారత్‌లో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే ఈ దేశం నుంచి వెళ్ళిపోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు అన్నారు. బిజెపి పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరాస్తాలో పాకిస్తాన్ దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు, పట్టణ అధ్యక్షుడు పేంజర్ల రాకేష్, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడారు. గత నెలలో కాశ్మీర్‌లోని పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసిందని, వారిని భారతదేశం నుంచి వెళ్ళిపోవాలని సూచించిందని, ఈ నిర్ణయం ఏప్రిల్ 27, 2025 నుంచి అమలులోకి వచ్చిందని తెలిపారు. పర్యాటక వీసా, వ్యాపార వీసా, ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని, ఈ వీసాలతో ఉన్న వారందరిని వెళ్ళిపోవాలని భారత ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు సూచించిందని, ఇచ్చిన గడువు ముగిసిందని, దేశం నుంచి వెళ్ళిపోవాల్సి ఉంటుంది. ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా, పెద్దపల్లి ప్రాంతంలో ఎవరైనా పాకిస్తాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే పోలీస్ వారు గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, రాజం మహంత కృష్ణ, కలవల శ్రీనివాస్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీకాంత్, పడాల శ్రీధర్, గుడ్ల సతీష్, పడాల శ్రీను, మామిడి ఉమేష్, బొడ్డుపల్లి అంజి, మోడీ సతీష్, వేణు, మధూకర్, అంజి, శివ, సాయి, సురేందర్, మహేష్ తదితరులున్నారు.

## వృద్ధాశ్రమంలో నవ్వుల నజరానా హాస్యవల్లరి




గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో ఆదివారం నవ్వుల నజరానా హాస్యవల్లరి నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మేజిక్ రాజా మాట్లాడుతూ కృత్రిమంగా కాసేపు నవ్వినా.. ఫీల్ గుడ్ హార్మోన్స్ బాడీలో రిలీజ్ అయ్యి.. మనిషి ఆరోగ్యంగా ఉంటాడని, నవ్వితే హ్యాపీ.. నవ్వకపోతే బీపీ.. అని వైద్యులు సూచిస్తున్నారన్నారు. నవ్వు ప్రయోజనాలను అందరికీ తెలిపేందుకు 1998లో డాక్టర్ మదన్ కటారియా జనవరి 10న మొదటిసారిగా లాఫింగ్ యోగా పేరుతో నవ్వుల దినోత్సవం నిర్వహించారన్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మనిషి ఉద్యోగ, వ్యాపార, వ్యవహార విషయంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాడని, వయసుతో నిమిత్తం లేకుండానే బిపి, షుగర్ వంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారని, అలాంటి ఒత్తిడి నివారణకు దివ్యమైన ఔషధం నవ్వేనని తెలిపారు. అనంతరం క్లబ్ సభ్యులను కండువాలతో సత్కరించి అభినందించారు. క్లబ్ సభ్యులు మేజిక్ రాజా, చంద్రపాల్, హరి ప్రదర్శించిన పలు కామెడీ స్కిట్ లు, మేజిక్ రాజా మాట్లాడే బొమ్మ, హరి ఇంద్రజాల ప్రదర్శన వృద్ధులను విశేషంగా ఆకట్టుకుంది. తమ వయస్సును సైతం మర్చిపోయిన వృద్ధులు నవ్వులు, కేరింతలతో చప్పట్లు కొడుతూ ఆనందంగా గడిపారు. అనంతరం క్లబ్ సభ్యులు వృద్ధులకు మధ్యాహ్న భోజనం అందించడంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ప్లీజ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేజిక్ రాజా, చంద్రపాల్, సభ్యులు, పాత్రికేయులు దయానంద్ గాంధీ, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, మేజిక్ హరి, మొగరం గట్టయ్య, వై.లెనిన్, ఆశ్రమ నిర్వాహకులు పీటి స్వామి, గంట సత్తయ్య, జాకా సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాస రావు, బట్టల వెంకట్ గౌడ్, సీతారాం రెడ్డి, ఉరుకుల పరుగుల జై హింద్ తదితరులు పాల్గొన్నారు.

## సమరశీల పోరాటాల ద్వారానే హక్కులను కాపాడుకోగలం

**జిఎల్‌బికెఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ**

గోదావరిఖని, ప్రభాతవార్త:



సమరశీల పోరాటాల ద్వారానే హక్కులను కాపాడుకోగలమని ఐఎఫ్‌టియు అనుబంధ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (జిఎల్‌బికెఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ అన్నారు. జిఎల్‌బికెఎస్ రామగుండం రీజియన్ విస్తృత స్థాయి సమావేశం గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో నాయకులు ఈ.రామకృష్ణ అధ్యక్షతన ఆదివారం జరిగింది. గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం విలీనం తర్వాత రామగుండం రీజియన్ కూడా ఈ జనరల్ బాడీ సమావేశంలో జిఎల్‌బికెఎస్ ఉమ్మడి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి గని కార్మికుల వారి హక్కుల కోసం నిస్వార్థంగా, నిజాయితీగా పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని, జిఎల్‌బికెఎస్ అనేక ఆటుపోట్లను, ప్రభుత్వ నిర్బంధాన్ని, సింగరేణి యాజమాన్య నిరంకుశ విధానాలను ఎదుర్కొన్నదని, ఈ సంఘం నాయకులు యు.రాములు, కుమార స్వామిలతో పాటు ఎంతోమంది కార్మిక నాయకులు అమరులయ్యారని, అమరుల పోరాట స్ఫూర్తితో సంఘాన్ని బలోపేతం చేసి నిత్యం కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని, మే 20న జరుగనున్న దేశవ్యాప్త సమ్మెను సింగరేణి కార్మికుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం రామగుండం రీజియన్, డివిజన్‌ల నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, జిల్లా నాయకులు దుర్గం పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ట్రాఫిక్ పోలీసులు

**ఆటోలో మర్చిపోయిన నగదు అందజేత**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ట్రాఫిక్ పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రజల సౌకర్యార్థంలో ట్రాఫిక్ పోలీసులు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారని మరోసారి నిరూపించుకున్నారు. రామగుండం నుండి గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్‌కు పెసరి సునీత అనే దంపతులు ఆటోలో ఆదివారం బయలుదేరి బస్టాండ్‌లో దిగారు. ఈ సమయంలో తమ డబ్బుల బ్యాగును ఆటోలో మర్చిపోయినట్లు గుర్తించి, దగ్గరలో ఉన్న ట్రాఫిక్ పోలీసులను ఆశ్రయించారు. దీంతో ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్ రావు తమ సిబ్బందితో కలిసి సిసి కెమెరాలలో కనుగొని ఆటోలో ఉన్న 30వేల రూపాయలు డబ్బుతో ఉన్న బ్యాగును ఇప్పించారు. దీంతో బాధితులు ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు, సిబ్బందికి కృత్ణతలు తెలిపారు.

## ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్‌కు ఎంపికైన మెట్‌పల్లి క్రీడాకారిణి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణానికి చెందిన మెడి చెలిమెల సహస్ర అనే విద్యార్థిని తెలంగాణ నుంచి ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్ కు మొదటిసారి ఎంపిక యినట్లు కోచ్ బండి స్వామి ఆదివారం తెలిపారు. ఇటీవల పుణెలో జరిగిన 2వ ఆర్మీ గర్ల్స్ స్పోర్ట్స్ కంపెనీ ర్యాలీలో ప్రతిష్ఠాత్మక ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్ లో మెట్పల్లికి చెందిన మేడిచెల్మె సహస్ర ఆర్చరీ విభాగంలో తెలంగాణ నుండి మొట్ట మొదటిసారిగా అర్హత సాధించింద న్నారు. ఈసందర్భంగా అర్చరీ క్రీడకారిని సహస్ర ను కోచ్ బండి స్వామితో పాటు,పలువురు అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారిని గుర్తించండి

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారిని గుర్తించి వారికే కేటాయించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు ఆదివారం పెగడపల్లి ఓదెల మండలం కొలనురు గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన ఫిల్లింగ్ స్టేషన్ను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న అర్హులైన వారందరినీ గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని ప్రజా ప్రతినిధులకు తెలిపారు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలని ఆయన అన్నారు రెండు మూడు రోజులలో లబ్ధిదారుల పేర్లను నమోదు చేసి సంబంధిత పత్రాలను ఆయన అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజునమైన సదయ్య మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సారా గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సోదర మార్కెట్ ఉపాధ్యక్షులు సబ్బని రాయమలు ఫిల్లింగ్ స్టేషన్ యజమానులు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితునికి రూ.10వేల ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని ఎల్‌బినగర్‌లో నివాసముండే శశి ప్రసాద్ రెండు కిడ్నీలు చెడిపోయి బాధ పడుతుండగా, విషయం తెలుసుకున్న అంజని పుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆదివారం గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో వాకర్స్ ఆధ్వర్యంలో శశి కుమార్‌కు అంజనిపుత్ర ఎస్టేట్స్ డైరెక్టర్ కుంట కుమార్, సభ్యులు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన అంజని పుత్ర ఎస్టేట్స్ కు ఈ సందర్భంగా బాధితుడు శశి కుమార్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపి పెద్దపల్లి నియోజక వర్గ పరిశీలకులుగా నిమ్మకాయల ఏడుకొండలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా గ్రామ, వార్డు, మండల, పట్టణ, డివిజన్‌ల కమిటీ ఏర్పాటుకై పెద్దపల్లి నియోజక వర్గానికి పరిశీలకులుగా నిమ్మకాయల ఏడు కొండలును నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ, తనను నియమించినందుకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కిని నర్సింహులు, పొలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్ గౌడ్, జాతీయ నాయకులు టిటిడి మెంబెర్ నన్నూరి నర్సిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కంబంపాటి రాంమోహన్ రావు, టిఎన్‌టియుసి రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎంకె బోస్‌కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఏడుకొండలు అన్నారు.

# ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు శ్రీకారం

-నాగార్జున సాగర్, ఎస్.ఆర్.ఎస్.పి లలో పేరుకు పోయిన మట్టి,ఇసుక.- నీటి సామర్ధం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం.
-ఆరు దశాబ్దాలుగా పూడికతీత చేపట్టక పోవడంతో తగ్గిన నీటి లభ్యత- మునేరు నుండి వరద కాలువ ద్వారా పాలేరుకు 10 టి.యం. సి ల నీరు
- పాలేరు నుండి ఎత్తిపోతల పథకం ద్వారా మోతే మండలానికి నీరు - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..

.కోదాడ మే 4, ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా మేజర్ ప్రాజెక్టులలో పూడిక తీత పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.నీటి సామర్ధం పెంచేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అంకురార్పణ చుట్టిందని ఆయన వెల్లడించారు. జాతీయ కార్యక్రమంగా పూడిక తీత పనులు మొదలు పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆయన నీటిపారుదల శాఖాధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్, నీటిపారుదల శాఖా సి.ఇ



రమేశ్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగార్జునసాగర్,శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో మట్టి,ఇసుక పేరుకు పోవడంతో నీటి సామర్ధం తగ్గి పోయిందన్నారు. ఆరు దశాబ్దాలుగా పూడిక తీత పనులు చేపట్టక పోవడంతో నీటి లభ్యత తగ్గి పోయి టైల్ ఎండ్ భూములకు సరిపడా నీరు అందడం లేదన్నారు.ఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారాం సాగర్ ప్రాజెక్టుకు 67 టి.యం.సి ల గోదావరి జలాల నీటి కేటాయింపును కాంగ్రెస్ ప్రభుత్వం సాదించిందన్నారు.మునేరు నుండి పాలేరు రిజర్వాయర్ కు వరద కాలువ ద్వారా 10 టి.యం.సి ల నీటిని తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.తద్వారా పాలేరు వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించి నియోజకవర్గ పరిధిలోని మోతె మండలానికి నీరు అందించ నున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. నియోజకవర్గ పరిధిలో రెడ్ల కుంట, ఉత్తం పద్మావతి, ఆర్.9 లిఫ్ట్ ఇరిగేషన్ పనులపై సమీక్ష నిర్వహించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మఠంపల్లి. మే 04 ప్రభాతవార్త.

మఠంపల్లి మండల కేంద్రంలోని వివేకవర్ధిని ఉన్నత పాఠశాలలో 1999 2000 సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ్మనరసింహ ఫంక్షన్ హాల్ లో పదవ తరగతి పూర్తి అయ్యి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలన ఘనంగా జరుపుకున్నారు చిన్ననాటి మిత్రులందరూ కలిసి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ 25 సంవత్సరాల తర్వాత కలవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు అందరూ కలిసి ఆటపాటలతో సంతోషంగా గడపటం ఎంతో అనుభూతిని కలిగించిందని పలువురు విద్యార్థులు అన్నారు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన ఎస్పీ నరసింహ



హుజూర్ నగర్ టౌన్, మే 4, ప్రభాతవార్త :

సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదివారం హుజూర్ నగర్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ని లా అండ్ ఆర్డర్ విషయం లో పోలీ స్ శాఖ తీసుకుంటున్న జాగ్రత్త చర్య లు పోలీస్ శాఖ పని ప్రగతి ని ఆయన మంత్రికి వివరించారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గట్టుప్పల్4,మే,ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యావిద్యార్థులు 25ఏళ్ల తరువాత ఆత్మీయ సమ్మేళనంగా ఆదివారం పాఠశాలలో మళ్లీ కలుసుకున్నారు.ఎంతో ఉత్సాహభరితంగా జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందభరితంగా గడిపారు.ఈ సందర్భంగా వారు తమకు మార్గదర్శకులైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి అమృత దేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇలాంటి సమ్మేళనాలు విద్యార్థుల మధ్య బంధాలను బలపరచడమేకాకుండా పాఠశాల అభివృద్ధికి పెద్ద భారం మోస్తాయని అభిప్రాయపడ్డారు.వారు పాఠశాల అభివృద్ధికి తమవంతుగా సహకారాన్ని అందజేస్తామని తెలియజేశారు.ఈ సంఘటన విద్యార్థుల జీవితాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తయ్య, వెంకటేశ్వర్,ఉపేందర్,ఖైరుద్దీన్,లక్ష్మారెడ్డి,పూర్వ విద్యార్థులు అల్వాల్ రెడ్డి,లింగస్వామి,కొండయ్య,విజయ్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులపై కాల్పులు ఆపి, శాంతి చర్చలు జరపాలి

గట్టుప్పల్4,మే,ప్రభాతవార్త:



శాంతి చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని,మావోయిస్టులపై కొనసాగుతున్న కాల్పులను తక్షణమే నిలిపివేయాలని గట్టుప్పల్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఈ మాటలు చెప్పారు.ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని,అయితే కేంద్రం బూటకపు ఎన్‌కౌంటర్లద్వారా మావోయిస్టులను టార్గెట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.మావోయిస్టులు తమ సిద్ధాంతాల ప్రకారం అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని,ప్రజలను దోపిడీ వ్యవస్థలు దోచుకుంటున్న వేళ,కాపాడాల్సినవారు కార్పోరేట్ వర్గాలకు కొమ్ముకాస్తున్నారని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రశ్నిస్తున్న మావోయిస్టులను కాల్చి చంపడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు.ప్రభుత్వాలు ప్రజల హక్కులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా ఆ హక్కులకోసం పోరాడేవారిని శత్రువులుగా చూడడం సరికాదని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు వెంటనే ప్రారంభించాలని కర్నాటి మల్లేశం డిమాండ్ చేశారు.

## ఆదర్శ పాఠశాలలో ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

మునగాల మే 4 ప్రభాతవార్త



ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ బూర.సైదయ్య గౌడ్ తెలిపారు.ఈ విద్యా సంవత్సరం ఇంటర్ ఫలితాలలో 99!! ద్వితీయ సంవత్సరంలోనూ, 93!! ప్రథమ సంవత్సరం ఫలితాలను సాధించినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూల్ లలో ప్రథమ స్థానంలో నిలిచిన మునగాల మోడల్ స్కూల్‌లో 202526 విద్యా సంవత్సరానికి ప్రథమ సంవత్సరం అడ్మిషన్లకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా స్వీకరిస్తున్నారన్నారు .ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ , బైపీసీ, సిఇసి, యం ఇ సి గ్రూపులకు సంబంధించి ప్రతి గ్రూపులో40 సీట్ల చొప్పున అడ్మిషన్లు ఇవ్వనున్నామన్నారు. పది పాస్ అయిన ప్రతి విద్యార్థి ఎటువంటి ఫీజు లేకుండానే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈనెల 5 నుంచి 20 వ తేదీలోపు ఈ అవకాశం ఉంటుందని ఎంపికైన విద్యార్థుల జాబితా మే 26న పాఠశాల నోటీసు బోర్డుపై ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మే 27 నుంచి 31 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్, సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు.పీఎం శ్రీ పథకం ద్వారా ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థల కన్నా మెరుగైన తిగిలి ల్యాబ్స్, కంప్యూ టర్ ల్యాబ్స్, హెల్త్ ఎడ్యుకేషన్ ల్యాబ్స్, లైబ్రరీ సౌకర్యాలతో పాటు బాలి కలకు ఉచిత హాస్టల్ సౌకర్యం కూడా కల్పించబడుతున్నట్లుఈ అవకాశా న్ని నిరుపేద కుటుంబాల విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

హుజూర్‌నగర్‌టౌన్ మే 4 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దారా రాంబాబు మెమోరియల్ రెండు తెలుగు రాష్ట్రాల క్రికెట్ పోటీలు ఆదివారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాముల రామిరెడ్డి ప్రారం భించారు. దారా రాంబాబు సంస్మరణసభ సీనియర్ క్రీడా కారుడు దొంతగాని రాజారమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా సిఐ జి.చరమందరాజు మాట్లాడుతూ చనిపోయిన స్నేహితుడి జ్ఞాపకార్థం ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత చదు వుతో పాటు క్రీడలలో రాణించి శారీరక ధారుడ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. క్రీడాకారులకు విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సైతం కల్పించడం జరుగుతుందని, తల్లిదండ్రులు పిల్లల చదువుతోపాటు క్రీడా నైపుణ్యాలను నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు,క్రీడాకారులు బొప్పని వెంకటేశ్వర్లు,గొంగటి మధుసూ దన్‌రెడ్డి, మాబాషా, బెల్లంకొండ ఉపేందర్,క్రికెట్ కోచ్ ఖాజా,వండ్ల హుస్సేన్‌గౌడ్,బెల్లంకొండ అమర్,మోహన్‌బాబు,దేవిశెట్టి రవి,గొల్లగోపు నవీన్,గణపతిరాజు,కర్నె కృష్ణతదితరులు పాల్గొన్నారు.

## 7 నుండి ఉచిత వాలీబాల్, కబడ్డీ శిక్షణ

హుజూర్‌నగర్‌టౌన్ మే 4 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని వి.వి.ఎం పాఠశాలలో ఈనెల 7 నుంచి జూన్ 4 వరకు శాంతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వాలీబాల్, కబడ్డీ శిక్షణ అందిస్తున్నట్లు రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి చందా సుధాకర్‌రెడ్డి ఒక పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. ఈ వేసవిలో అందిస్తున్న ఉచిత శిక్షణను విద్యార్థులు,యువకులు ఫిజికల్ ఎడ్యుకేషన్‌తోపాటు హెల్త్ జాగ్రత్తలు శిక్షణ ద్వారా తెలుసుకోవాలని అన్నారు. శిక్షణలో అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయుల చేత ప్రతిరోజు ఉ దయం 5.30గం.ల నుంచి 8.30గం.ల వరకు అలాగే సాయంత్రం 4.30గం.ల నుంచి 6గం.ల వరకు ఉచిత శిక్షణ అందించబడుతుందని ఆసక్తి ఉన్న యువకు లు, విద్యార్థులు,క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. మే 04 ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ్మ చెంచులక్ష్మి ్మ సమేత శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు.

# కాటారం వార్త

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాటారం, మే 4, ప్రభాతవార్త

11కేవీ చింతకాని ఫీడర్‌పై చెట్టు కొమ్మలు తీయుట, మరమ్మతుల దృష్ట్యా నేడు ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ ఏఈ ఉపేందర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## వరి ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలి

-అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలి

-తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లయ్య

మహముత్తారం, మే 4, ప్రభాతవార్త



కళ్ళాల్లో ఆరబోసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, అదేవిధంగా అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లయ్య డిమాండ్ చేశారు. ఈసందర్భంగా రాధారావు మల్లయ్య మాట్లాడుతూ..మహాముత్తారంలోని పిఎసిఎస్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులు వరి ధాన్యాన్ని కల్లాలలో ఆరబోసుకొని 20రోజులు గడుస్తా ఉన్న మాయిశ్చర్ వచ్చినప్పటికీ కాంటాలు కాక కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాలతో అనేకమంది రైతుల వడ్లు తడిసిపోయి నానా అవస్థలు పడుతున్నారని వారన్నారు. ఇందులో కొనుగోలు కేంద్రం నిర్వాహకుల నిరక్ష ్యం, అదేవిధంగా అధికారులు పర్యవేక్షి ంచకపోవడమే ఈ అలసత్వానికి కారణమని వారు అన్నారు. రైతుని పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈరోజు వరకు ఒక్క లోడు కూడా పంపించలేదని వారు వాపోయారు, నిరక్ష్యాన్ని వీడి వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా ఇటీవల రెండు రోజులుగా కురిసిన వర్షాలకు వారి మొక్కజొన్న ఇతర పంటలు దెబ్బతిన్నాయని వాటిని జిల్లా అధికారులు వెంటనే ఆ నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం రైతులకు చెల్లించాలని లేనియెడల ఆందోళన పోరాటాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కావటి మల్లయ్య, కావటి మహేష్, ఇరికి రజిత, కావటి రమ్య, తదితరులు రైతులు ఉన్నారు.

## హోప్ ఇంటర్నేషనల్ అవార్డును అందుకున్న ఆద్విక

భూపాలపల్లి, మే04, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన చల్లూరి ఆద్విక హోప్ ఇంటర్నేషనల్ వరల్డ్ అవార్డును అందుకున్నారు. 2025 సంవత్సరానికి గాను హోప్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్వహించిన పోటీలకు దేశ వ్యాప్తంగా 290 మంది 18 గ్రూపులు, 8 కేటగిరిలలో పోటీలు నిర్వహించారు. కూచిపూడి, భరతనాట్యం విభాగంలో చల్లూరి ఆద్విక ప్రతిభ కనబరచగా ప్రపంచ రికార్డును నెలకొల్పి అవార్డును సొంతం చేసుకుంది. ఈ అవార్డుకు ఆద్విక ఎంపిక కావటం పట్ల వారి తల్లిదండ్రులు చల్లూరి ప్రభాకర్ హర్షం ప్రకటించారు. హోప్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో ఆద్వికకు బెస్ట్ అచివ్‌మెంట్ అవార్డు దక్కిందని వారు తెలిపారు.

# దత్తాత్రేయుని ఆశీష్షులు ప్రజలందరిపై ఉండాలి

-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు

-ఘనంగా దత్తాత్రేయ ఆలయ వార్షికోత్సవ వేడుకలు..

-32మంది వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో మహోత్తరమైన పూజలు

కాటారం, మే 4, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు స్వగ్రామమైన ధన్వాడలో వారి కుటుంబంచే నిర్మితమైన శ్రీ దత్తాత్రేయ దేవాలయ మూడవ వార్షికోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. పురోహితులు శ్రీరాంభట్ల కృష్ణమోహన్ శర్మ ఆధ్వర్యంలో 32మంది వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో మహోత్తరమైన పూజలు, వేద మంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ధర్మపురి ఎమ్మెల్యే అడ్డూరి లక్ష ్మణ్ కుమార్ పాల్గొన్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు అడ్డూరి లక్ష ్మణ్ కుమార్‌కు మెమెంటో ఇచ్చి శాలువాతో సన్మానం చేశారు. ఆలయ మూడవ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం దత్తాత్రేయుని దేవాలయంలో పుణ్యాహవచనము, గణపతి పూజ, 54 ప్రత్యేక కలశములు ఏర్పాటు చేసి మూలవిరాట్ దత్తాత్రేయ స్వామికి అభిషేకము, పంచామృతాభిషేకము, పుష్పార్చన, దత్త హోమం నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలన్నీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేకంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున వచ్చిన భక్తులు దత్తాత్రేయుని దైవ దర్శనం చేసుకొన్నారు. భక్తులకు మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, ధన్వాడ గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహర్షి భగీరథుని స్థానం ప్రత్యేకమైనది

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

-బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ జయంతి వేడుకలు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రాచీన భారత ఋషుల గొప్ప చరిత్రలో మహర్షి భగీరథుని స్థానం ప్రత్యేకమైనదని, ఆయన మహాతపస్విగా, ప్రజల క్షేమం కోసం గంగా నదిని భూలోకానికి తీసుకురావడంలో చేసిన అశ్రాంత ప్రయాసల ఫలితంగా ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్షి ్మ అన్నారు. మహర్షి భగీరథ నిశ్చల సంకల్పానికి ప్రతీకగా నిలిచిన వ్యక్తిత్వం, ప్రతి పౌరునికీ స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ జయంతి నిర్వహించారు. స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్షి ్మ ముఖ్య అథిగా పాల్గొని భగీరథ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహర్షి భగీరథ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహర్షి భగీరథ సేవా దృక్పథం మరియు ప్రజల పట్ల ఉన్న బాధ్యతా భావాన్ని మన జీవితాల్లో అలవర్చుకోవాలని సూచించారు. మహర్షి భగీరథ ఆశయాలను నేటి సమాజంలో అమలుపరచుకోవడమే ఆయనకు నిజమైన నివాళి అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, సగర సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రమోళి, సగర సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సత్యవతి కృష్ణ, సగర యువజన సంఘము జిల్లా అధ్యక్షులు హేమంత్, బిసి సంఘం బాధ్యులు సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పదిలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

భూపాలపల్లి, మే04, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 10వ తరగతి పరీక్షలో బి షాహిద్ 569, ఎస్ అనూజ్ఞ 565, సుమయ 563, చిత్తారి కావ్య 562 సాధించగా 27 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 17 మంది 500 పైగా మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ చీరాల అనిల్ తెలిపారు. ఆ మార్కుల సాధనలో సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపల్లి శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఏజిఎం పద్మాకర్, అకాడమి కో ఆర్డినేటర్ శివకోటేశ్వర్‌రావు, పదవ తరగతి ఇంచార్జీ వెన్నంపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజాన్ని మీడియా ప్రతిబింబించాలి

- కేయు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ సురేష్‌లాల్

ఎడ్యుకేషన్ కేయూ, మే 4 ప్రభాతవార్త :



సమాజంలో చోటు చేసుకున్న పరిణామాలు సంఘటనలను రాజకీయం ఒక చిత్రాన్ని ప్రజల మనోగతాన్ని మీడియా ప్రతిబించాలని కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ బి. సురేష్‌లాల్ చెప్పారు. కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం 2022-2024 జర్నలిజం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమంకు దూర విద్య కేంద్రం సమావేశం మందిరంలో జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు, సమావేశంలో ముందుగా పహల్గం లో ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారికి సంతాపం తెలిపి రెండు నిమిషాలు మోనం పాటించారు. పేదరికం నిరక్షరాస్యత ఆకలి లాంటి రుగ్మతలు లేని సమాజం ఉండాలని జర్నలిస్టులు తపన పడాలని ప్రొఫెసర్ బి సురేష్ లాల్ ఆకాంక్షించారు. జర్నలిస్టులు మంచి సమాజం కోసం నిరంతరం నిఘా వేసుకొని ఉండాలన్నారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మధ్యమాల విస్తృతి మూలంగా ప్రపంచంలో ఏ సంఘటన జరిగిన కణాల్లో శరవేగంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టులకు సృజనాత్మకత ఉండాలని ఆచార్య బి.సురేష్ లాల్ సూచించారు. జర్నలిజంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవడానికి జర్నలిజం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటు కాలంతో పోటీ పడి పనిచేసే తత్వం ఉండాలని ఆయన చెప్పారు. ప్రపంచీకరణ నేపథ్యంలో శాస్త్ర సాంకేతిక రంగంలో వచ్చిన మార్పు మూలంగా గుర్తించిన మేధ (ఏఐ) మిషన్ లర్నింగ్ (ఎంఎల్) మీడియా స్వరూపంలో మార్చేశాయనీ చెప్పారు. గౌరవ అతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారి ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజం పట్ల కుటుంబం పట్ల బాధ్యతగా వ్యవహరించాల న్నారు. జర్నలిస్టులు సత్ప్రవర్తనతో మెలగాలని చెప్పారు. జర్నలిజంకోర్స్ చదివితే సమాజాన్ని చదివినట్టుగా ఉంటుందని డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి చెప్పారు తెలంగాణలోని వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల మట్టి వాసన తెలిసిన వ్యక్తిగా ఈ ప్రాంతానికి వచ్చానని ఆయన తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం స్టాఫ్ ట్రైనింగ్ డైరెక్టర్ డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి దేశ, రాష్ట్ర నలుమూలల్లో ప్రముఖ జర్నలిస్టులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. వరంగల్‌లోని జనధర్మ, వరంగల్ వాణి దినపత్రికలను తాను లెటర్ ప్రెస్‌లో చూసానని ప్రస్తుతం డిజిటల్ మీడియాను చూస్తున్నానని డాక్టర్ వెంకటరమణ గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జర్నలిజం విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిజం కోర్స్ చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు కొదవ లేదన్నారు. జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహారాములు, పెరుమళ్ళ వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, చిరంజీవి, డాక్టర్ శంకర్, సిబ్బంది ప్రసుప్,విద్యార్థులు ఈర్ల కుమార్, దుబాసి రవీందర్, బి.కమలాకర్, పున్నంచందర్, సునీత, మహోన్నత, కే.బాబురావు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మర్కజి ఉన్నత పాఠశాలలో విజ్ఞాన వేసవి శిబిరం ముగింపు

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మే 4 :

నేడు అనగా ఆదివారం స్థానిక ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాలలో, జనవిజ్ఞాన వేదిక వారి సౌజన్యం తో ఐదు రోజులు ఉద్దేశించిన విజ్ఞాన వేసవి శిబిరం కాజీపేట పురుషోత్తం అధ్యక్షతన ముగిసింది. మూడవరోజు ఆరోగ్యం పైన అవగాహన పెంపొందించడానికి యోగ గురించి డాక్టర్ లింగమూర్తి గారి తరగతులు నిర్వహించారు మరియు మూఢనమ్మకాల నిర్మూల నిర్మూలన పై బుచ్చిరాములు మ్యాజిక్ తరగతులు నిర్వహించారు. రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో భిక్షపతి ఒరిగామి పేపర్ టోపీలు మరియు మంజుల మెలకువలు నేర్పారు. నేడు గణిత శాస్త్రంలో మెలకువలు మరియు మెమరీ రిటెన్షన్ టెక్నిక్ ల గురించి విశ్రాంత ఎం ఈ ఓ భిక్షపతిఉపన్యసించారు. మరియు పాటల, నృత్య ,



ఉపన్యాస, చిత్రలేఖనం, చదరంగ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. అలాగే ధృవ పత్రాలను అంద చేశారు. చివరగా శాస్త్రవేత్తలతో ముఖా ముఖి అనే కార్య క్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అడిగిన పలు ఆసక్తికర సందేహాలను ఎన్ఐటి ఆచార్యులు సిబి రామారావు , ఎల్ ఆంజనేయులు, రిసోర్స్ పర్సన్స్ శ్రీమతి సుమలత, శ్రీనివాస్ లు నివృత్తి చేశారు. ఈ వేసవి శిబిరం ముగింపు కార్యక్రమంలో మర్కజీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కిరణ్, లింగ మూర్తి, జె వి వి ప్రధాన కార్యదర్శి రామంచ భిక్షపతి , శ్రీమతి విద్యా టీచర్ మరియు రిసోర్స్ పర్సన్స్ వివిధ పాఠశాలల విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్

.శాయంపేట, మే 4, (ప్రభాతవార్త)



శాయంపేట మండలం గోవిందాపూర్ గ్రామానికి చెందిన దాసి శ్రావణ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ గా ఎన్నికయ్యారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, వరంగల్ రూరల్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు ఆదివారం ఆ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేసిన వారికి ఎన్నటికైనా గుర్తింపు ఉంటుందని నాకిచ్చిన ఈ అవకాశాన్ని పార్టీ నాయకులను కలుపుకొని ముందుకు పోతానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన పార్టీ శ్రేణులు గంగుల మనోహర్ రెడ్డి, మెతుకు తిరుపతి రెడ్డి, రామ్ శెట్టి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులకు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, పార్టీ కార్యకర్తలకు, యూత్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## కార్మిక సంక్షేమ మాసోత్సవం లోగో ఆవిష్కరణ

మే 4, ప్రభాతవార్త హన్మకొండ టౌన్

:ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కార్మిక నాయకుల తో సమావేశమై.... అనంతరం కార్మిక సంక్షేమ మాసోత్సవం లోగో ఆవిష్కరించారు. సందర్భాన్ని పురస్కరించుకొని దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... కార్మిక సంక్షేమం కోసం మే మాసమంతా కార్మికవాడలలో తిరుగుతామని అన్నారు. వివిధ కార్మిక పని ప్రదేశాలలో కార్మికులతో మాట్లాడుతూ... వారి సమస్యలు తెలుసుకుంటూ... పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. హక్కుల సాధనకై కార్మికులు కలిసి కట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర కౌన్సిల్ తీర్మానాలని బలపరుస్తూ పలు తీర్మానాలు చేశారు. గ్రామీణ పనికి ఉపాధి హామీ పథకానికి పని దినాలు 150 కి పెంచి.... రోజుకు 350 చొప్పున కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ అసంఘటిత రంగంల్లో పనిచేస్తున్నటువంటి , హోటల్, రెస్టారెంట్స్ కార్మికులకి సామాజిక ఆర్థిక భద్రత కల్పించాలని కోరారు. బీడీ కార్మికులకి పింఛన్ లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7 వ తేదీ నుండి జరిగే ఆర్టీసీ ఉద్యోగ, కార్మికుల సమ్మెకి మద్దతును ప్రకటించారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సఫాయి కార్మికులకి కనీస వేతన అందించాలని కోరారు. గిగ్ వర్కర్స్ కి సామాజిక ఆర్థిక భద్రత , బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయిని రవి, ఇంజాల మల్లేశం, రవీందర్ రెడ్డి, ఎండి ఇస్మాయిల్, రమేష్, బాబురావు, నరహరి, శివకుమార్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# 20న జరిగే కార్మిక సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

మే 4, ప్రభాతవార్త సుబేదారి

:ఆదివారం వడ్డేపల్లిలోని దాస్యం వినయ్ భాస్కర్ ఇంటివద్ద భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్మిక విభాగం రౌండ్ టేబుల్ సమావేశాన్ని వినయ్ భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూఅన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా హక్కుల సాధన కోసం కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్ ల ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ నెల 20 తారీకున జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ని జయప్రదం చేయాలని కోరారు. సమ్మెను విజయవంతం చేసేందుకు, సదస్సులు, సమావేశాలు నిర్వహించి కార్మిక లోకాన్ని చైతన్యపరచాలని సూచించారు. కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి విరమించుకోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో కార్మిక లోకం ఏకమై... దేశాన్ని స్తంభింప జేస్తుందని హెచ్చరించారు. రైతుల ఉద్యమ తరహాలో కార్మిక ఉద్యమం సైతం రాబోతోందని తెలిపారు. అసంఘటిత, సంఘటిత కార్మికుల సంక్షేమం కోసం అధికారం ఉన్నా లేకున్నా కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్మికుల పట్ల ,



వారి కుటుంబాల అభివృద్ధి, సంక్షేమం పట్ల నిబద్ధతతో పని చేశానని గుర్తు చేశారు. పది సంవత్సరాలుగా వివిధ కార్మిక చైతన్య కార్యక్రమాలు చేపడుతూ, కార్మికులకు కొంత మేలు చేయడం ద్వారా అంతులేని సంతృప్తిని పొందానని, రానున్న రోజుల్లో సైతం ప్రభుత్వం నుంచి, అధికారుల నుంచి కార్మికులకు న్యాయంగా దక్కాల్సిన ప్రయోజనాలు అందేవిధంగా కృషి చేస్తానని అన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్మిక విభాగం నాయకులు నాయిని రవి, ఇంజాల మల్లేశం, ఈసంపెల్లి సంజీవ, రవీందర్ రెడ్డి, కాటాపురపు రాజు, రఘుపతి రెడ్డి, భిక్షపతి, సిద్దికి, గొర్రె విజయ్, రఘు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

..పెద్ద అడిశర్లపల్లి,04 మే, ప్రభాత వార్త



గుడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983 84 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు రెడ్డి బుచ్చిరెడ్డి, సముద్రాల మల్లికార్జున్, శీలం నారాయణ రెడ్డి, నల్ల మల్లయ్య ఉపాధ్యాయులను మండల విద్యాధికారి సముద్రాల శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు సిహెచ్ వెంకటయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ కుల శ్రీనివాస్ వారిని ఘనంగా సన్మానించారు, విద్యార్థినీ, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటన గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు ,ఈ కార్యక్రమంలో పరకాల దామోదర్ రెడ్డి, జి. దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ కార్మికులారా ఇదే ఆఖరిపోరాటం

**ఇకనైనా మేలుకో నీ లక్ష్యం చేరుకో ఎన్నాళ్ళు, ఎన్నేళ్లు ఈ బాంచెన్ బతుకులు బతుకుదాంనేడు జరిగే ఆర్టీసీ కవాతును జయప్రదం చేయండిఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ**

మే 4, ప్రభాతవార్త హన్మకొండ టౌన్

:ఆర్టీసీ యాజమాన్యం మనల్ని యమలోకంలో ఉంచింది, ప్రతి నిత్యం యమలోక శిక్షలు విధిస్తూ చిత్రహింసలు పెడుతుంటే ఇంకా ఈ యమలోకంలో ఉందామా! మన భూలోకానికి వెళ్దామా! ఒక్కసారి మీరే ఆలోచించి నిర్ణయం తీసుకోండి అంటూ జాక్ నాయకులు కార్మికుల ను ఉద్దేశించి అన్నారు. ప్రతి రోజు సచ్చిన శవాల మాదిరిగా ఉండే కన్నా! ఒక్క సారి సమ్మె పోరాటంలో సచ్చే దాక కొట్లాడుదాం హక్కులను సాధించుకుందాం ఒక్కసారి పిడికిలి బిగించండి మే 5 న కార్మిక కవాతుకు కదం తొక్కండి మనం నిర్వహించే ఈ "కవాతు" ప్రభుత్వ, యాజమాన్యాలకు కనువిప్పు కలగాలి, సమ్మె లో పేర్కొన్న డిమాండ్స్ పరిష్కరింప చేయాలి ఇప్పుడు కాక పోతే ఇంకెప్పుడు ఉద్యమం చేసే అవకాశం ఉండదు. ఇదే చివరి అవకాశం ,ఇదే చివరి పోరాటం, రండి కదలండి, కదిలించండి, బ్యాచెన్ బతుకులు వీడండి. భరిగీసి బరిలోదిగండి. సమ్మె సమరభేరి మ్రోగించండి అని పిలుపునిచ్చారు. "కవాతు" ఆర్టీసీ కళాభవన్ నుండి మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం సాయంత్రం 6 గంటలకు బస్ భవన్ వద్ద ముగింపు. కావున పెద్ద సంఖ్యలో కార్మికులు ఖాకి డ్రెస్ ధరించి రావాలని, ఎవ్వరి డ్రెస్ కోడ్ వారు పాటించాలని కోరడమైనది అని జాక్ నాయకులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## బిజెపి మండల అధ్యక్షుడుగా వనం రామాంజి

హాలియా, ప్రభాతవార్త, మే 4:



బిజెపి అనుముల మండల అధ్యక్షుడిగా అనుముల మండలం పేరూరు గ్రామానికి చెందిన వనం రామాంజిని నియమిస్తూ జిల్లా బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వనం రామాంజి మాట్లాడుతూ పలు సామాజిక సేవ చేయడం వల్ల ఈ పదవి దక్కిందని, నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పిన జిల్లా అధ్యక్షుడికి, సాగర్ నియోజకవర్గం, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పలు వివాహ వేడుకలలో పాల్గొనమాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

చందంపేట ప్రభాత వార్త 5

చందంపేట పెద్దాముల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త ఉప్పునూతల నాగేష్ లక్ష్మమ్మ కుమారుడు వినయ్అశ్వినీల, విజమూరి గేట్ వద్ద అనూష మల్లేష్ నాయక్ ల ,దేవరకొండ మండలం పెద్ద తండా లో జరిగిన నరేందర్భానుప్రియ ల,చింతపల్లి మండలం గాసిరం తండాలో శిరీష కుమార్ ల, కొండమల్లెపల్లి మండలం దంజిలాల్ తండాలో రజితరాజేష్ ల, దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఇప్పలపల్లి అంజి వివాహ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ వైస్ ఎంపీపీ సుభాష్ గౌడ్ బోయపల్లి రాములు గౌడ్ మాజీ ఉప సర్పంచ్ బొమ్మ వెంకటయ్య ఉప్పునూతల శీను పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కల్లు గీత కార్మికుల సమస్య లు తక్షణమే పరిష్కారం చేయాలి

**గొల్లపల్లి రాజేందర్ గౌడ్**

**ముసనపల్లి కుమార్ గౌడ్**

**గుండెబోయిన రవి గౌడ్**

*ములుగు, మే 4, (ప్రభాతవార్త) :*

ఏజెన్సీ లో అనాదిగా వృత్తి చేస్తున్నా కల్లు గీత కార్మికుల కు అందరికి సెప్టి మొకులు బైక్ లు ఇవ్వాలి ములుగు జిల్లాకు చెందిన గౌడ కులానికి చెందిన నాయకులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కోరారు. ములుగు జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలిమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి కల్లు గీత కార్మిక సంగంజిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం తో పాటు ఆత్మీయ సన్మానం చేసిన గీత కార్మికులుములుగు కల్లు గీత కార్మికుల ఎదురుకుంటున్న సమస్య ల పరిష్కారం కొరకు



కృషి చేయాలని మంత్రి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతు 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛన్ తక్షణమే ఇవ్వాలని .టువిలర్ బైక్ లు ఇవ్వాలని.అలాగే ఏజెన్సీ లో అనాదిగా కల్లు గీత వృత్తి చేస్తున్నా గీత కార్మికుల కు సెప్టి మొకులు ఇవ్వాలని రద్దు చేసిన సొసైటీ లను పునరుద్దరణ చేసి సంక్షేమ పథకాలు అందించాలని. పెండింగ్ లో ఉన్నా ఎక్స్ గ్రేషి యాలు తాడి కార్పొరేషన్ చెక్కులు తక్షణమే విడుదల చేయాలని తాటి చెట్టు పై నుండి పడిన బాధితులకు ఇచ్చే మెడికల్ సర్టిఫికెట్ సులభతరం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కల్లు గీత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్. జిల్లా నాయకులు ముసనేపల్లి కుమార్ గౌడ్. కునూర్ అశోక్ గౌడ్. కక్కెర్ల అశోక్ గౌడ్. పులి రమేష్ గౌడ్ బుర్ర జనార్దన్ గౌడ్. మునిగాల సుధాకర్ గౌడ్ కల్లు గీతకార్మిక సంఘం మల్లంపల్లి మండల బాధ్యులు శ్రీకాంత్ గౌడ్ గౌడ్.బొమ్మెర శ్రీనివాస్ గౌడ్ బండి శ్రీనివాస్ గౌడ్.క్యెరి మొగిలి గౌడ్ మునిగాల శ్రీనివాస్ గౌడ్. పున్నం గౌడ్ తో పాటు 50 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.




## పదవ తరగతి జిల్లా టాపర్ కారుణ్యకు ఆర్థిక చేయూత

**రూ. 10 వేల నగదు అందజేసిన జయదేవ్**

*ములుగు, మే 4, (ప్రభాతవార్త) :*



ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్వాయికి చెందిన డి కారుణ్య 577 మార్కులతో జిల్లా టాపర్గా నిలవడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల నుండి అత్యున్నత మార్కులతో జిల్లా టాపర్గా నిలిచి ములుగు జిల్లా పేరు ప్రతిష్ఠలను మరియు విద్యాశాఖ, ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని ద్విగుణీకృతం చేసినటువంటి డి కారుణ్య ను జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి అప్పని జయదేవ్ ప్రోత్సాహకంగా పదివేల రూపాయల నగదు అందజేసి తన యొక్క సేవ దాతృత్వాన్ని చాటుకోవడం జరిగింది. తన ప్రతిభను గుర్తించి ప్రోత్సాహకంగా పదివేల రూపాయల నగదు అందజేసినటువంటి ఏసీజీఈ అప్పని జయదేవ్ కి కారుణ్య, వారి తల్లిదండ్రులు మరియు విద్యా అభిమానులు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటం మల్లారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యా అభిమానులు పాల్గొనడం జరిగింది.

## మంత్రుల పర్యటనలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచిన ధనసరి సూర్య

**కాంగ్రెస్ జెండా ఊపి కార్యకర్తలను**

**ఉత్తేజపరిచిన యువ నాయకుడు**

*ములుగు, మే 4, (ప్రభాతవార్త) :*



ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన మంత్రుల పర్యటన సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కుమారుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్ లు ఘట్టమ్మ దేవాలయాన్ని దర్శించుకుని అక్కడి నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీగా ములుగు జిల్లా కేంద్రానికి విచ్చేశారు. సందర్భంగా హాజరైన సూర్య కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి, బుల్లెట్ వాహనాన్ని నడిపి కార్యకర్తల్లో ఉత్తేజ నింపారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు బానోతు రవి చందర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మునిన పెల్లి కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాద్య శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి, నాయకులు చింత నిప్పుల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*ములుగు, మే 4, (ప్రభాతవార్త) :*

కాకతీయ ఉన్నత పాఠశాల ములుగు 19971998 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం హోటల్ రాయల్ ప్లాజా ములుగు లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సుమారుగా 80 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. మరియు వారికి చదువు చెప్పిన గురువులకు ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ ప్రతి ఒక్కరూ ఆనందముతో కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన ఉపాధ్యాయులకు బహుమతులను ఇచ్చి వారి ప్రేమను చాటుకోవడం జరిగింది. ఆ రోజుల్లో గురువులంటే భయం ఉండేదని వారు చెప్పిన మంచి మాటలను తూచా తప్పకుండా పాటించడం వల్ల ఈరోజు ఎంతో మంది విద్యార్థులు ప్రయోజకులయ్యారని ఉపాధ్యాయుల సేవలను కొనియాడడం జరిగింది.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*(ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప)):*



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 200507 సంవత్సరంలో చదివిన ఇంటర్ విద్యార్థులు కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ప్రిన్సిపాల్ వెంకటస్వామి పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, పూర్వ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమం చేయడం ద్వారా స్నేహభావం బలపడుతుందని, పూర్వ విద్యార్థులు ఎల్లప్పుడూ కలిసి ఉండాలని, కష్టసుఖాల్లో పలుపంచుకోవాలని అన్నారు. అలాగే ఈ సంవత్సరం ఈ కళాశాల నుండి ఇంటర్ లో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం వెంకటేశ్వర్లు, వెంకన్న, సమ్మయ్య, నాగేందర్ మరియు పూర్వ విద్యార్థులు రాజేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో కిక్కిరిసిన భక్తజనం

**ఆదివారం ఆటవిడుపు**

**కావడంతో భక్తులరాక**

**భక్తులతో నిండిన జాతరరోడ్లు,**

**సౌకర్యాలు లేక భక్తులు ఇక్కట్లు**

*తాడ్వాయి (ప్రభాతవార్త) మే 04*

మేడారంలో భక్తులు కిక్కిరిసిపోయారు. తెలంగాణా జిల్లాలనుంచియే కాకుండా పొరుగున గలచత్తీష్ గడ్ ,ఒరిస్సా, మహరాష్టంట, మధ్యప్రదేశ్, రాష్ట్రాలనుంచి వాహనాలలో తరలివచ్చారు విడిది గృహలలో బసచేశారు. వీల్లేకాకుండా దేశ,విదేశాల నుంచి ప్రొఫేసర్లు, విద్యావంతులు, పర్యాటకులు మేడారాన్ని సందర్శించారు. దేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. భక్తులరద్దీ పెరగడంతో గద్దెలపై జనం కిక్కిరిసిపోయారు. ఉద్యోగస్తులు, పాఠశాల్ల విద్యార్థులు, వివిదవర్గాల వ్యాపారస్థులు, రాజకీయ



నాయకులు ప్రముఖులు, పెద్ద ఎత్తున మేడారంలో మొక్కులు సమర్పించుకున్నారు. భక్తులరద్దీ పెరగడంతో తొక్కిసలాట లేకుండా క్యూలైన్ ద్వార గద్దెలకు చేరుకుని అమ్మవార్లకు మొక్కులు, సమర్పించుకుని, ఆడబిడ్డకు చీరె,సారెలను సమర్పించుకున్నారు. ప్రముఖులను పూజారులు శాలువతో సన్మానించారు. అమ్మవార్లవార్ల ప్రసాదాన్ని సమర్పించారు. దైవదర్శనానికి ముందుగా పిల్లలు పెద్దలు, మగవాల్లు, మహిళలు ఆనవాయితీ ప్రకారంగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేశారు. వేలసంఖ్యలో భక్తులు తరలిరావడంతో జంపన్నవాగులో భక్తులరద్దీపెరిగింది. ఇదిలా ఉండగా దొంగలుచోరీలకు పాల్పడే అవకాశం పెరిగింది పోలీసుల బందోబస్తు పెంచాలని భక్తులు కోరుతున్నారు. ముఖ్యంగా గద్దెలు, ఐటిడి ఏ క్యాంప్ కార్యాలయం, చిలకలగుట్ట, జంపన్నవాగు ప్రాంతాలలో భక్తులు రద్దీగా ఉంటున్నారు. జాతరలో రోడ్లపై వాహనాలు నిలువుతున్నారు. పార్కింగు స్థలాలకు వెల్లడంలేదు. దీంతో రోడ్లనిండా వాహనాలె ఉంటున్నాయి. తాగునీరు ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు ఇక్కట్లు పడ్డారు. భయటనుంచి మినరల్ వాటర్ కొనుక్కుని దాహంతీర్చుకున్నారు. గద్దెలవద్ద మాత్రమే దేవాదాయ అధికారులు తాగునీటి ని ఏర్పాటుచేశారు. పారిశుద్యపనులు మెరుగ్గా చేయించినట్లుయితే బాగుంటుందని భక్తులు కోరుతున్నారు.

## ములుగు బస్టాండ్ నమూనా విడుదల చేసిన అధికారులు

*ములుగు, మే 4, (ప్రభాతవార్త) :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లా కేంద్రంలో మంజూరు చేసిన బస్టాండ్ నమూనాను సంబంధిత అధికారులు ఆదివారం విడుదల చేశారు. గత కొన్ని ఏ ళ్ళ గా ములుగు బస్టాండ్ నిర్మాణం జరగక ప్రయాణికులు ఇబ్బంది పడేవారు. ఈ క్రమంలో ములుగు జిల్లా మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో రూపాయలు 4 కోట్ల 80 లక్షలు నిధులను బస్టాండ్ నిర్మాణానికి మంజూరు చేయగా నిర్మాణ పనులను ఆదివారం మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, సీతక్కలు శంకుస్థాపన చేశారు.

# గౌరారం ప్రాజెక్టు పనులు కళయేనా,,?

**గిరిజనుల పోలాలకు సాగునీల్లు**

**ఈసారికరువే**

**బీల్లుగా మారనున్న**

**వందలాది ఎకరాలు,**

**వృథాగాపోతున్న గౌరారం**

**వాగునీల్లు ,**

**నిదులు మంజూరైన**

**పట్టించుకోని సాగునీటి**

**అధికారులు**

*తాడ్వాయి ప్రభాతవార్త మే 04*

గౌరారం ప్రాజెక్టపనులు కళయేనా? అనిరైతులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని నర్సాపురం సమీపంలో ప్రవహస్తున్న గౌరారం



వాగునీల్ల వృదాగా పోతున్నాయని రైతులు అంటున్నారు. ఊవాగునీల్ల వృదాగా పోకుండా ఆనకట్ట కట్టినట్లయితె,నర్సాపురం, కాటాపురం, దామెరవాయి, పంబాపురం, ఐలాపురం గ్రామాలలో పోలాలకు ఈవాగునీల్లె సాగుకు వస్తాయి. వాగుపై ప్రాజెక్టు నిర్మించక పోవడం మూలంగా నీరంతా వృదాగ పోతున్నాయి. వందలాది ఎకరాలు సాగునీరు లేక బీల్లుగా మారనున్నాయి. ప్రాజెక్టనిర్మాణంకు మంత్రిసీతక్క కృషితొ ప్రభుత్వం నిదులను మంజూరిచేసింది. అధికారుల పట్టింపులేక కాంట్రాక్టర్ ముందుకు రావడంలేదు. ఈక్రమంలొ పనులు నిలిచిపోయాయి. వర్షాకాలం ఇంకానెలరోజులు మాత్రమే మిగిలింది. ఈపనులు కళగా మిగిలాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఎన్నో ఎండ్లుగా ప్రాజెక్టు నిర్మాణం లేకవాగునీల్ల వృథాగా పోతున్నాయని పలుగ్రామాల రైతులు అదికారుల తీరుపై మండిపడుతున్నారు. మంత్రికృషిచేసి నిదులను మంజూరిచేయించినా అధికారులు పట్టించుకోక పోవడం వారినిర్లక్షానికి నిదర్సనంగా ఉందంటున్నారు. వాగునీరు వృథాగ పోవడం మూలంగా పోలాలు సాగుదల లేక సాగుకోల్పోతున్నాయి. అనేక కుటుంబాలు వ్యవసాయం సాగుబడిలేక పంటలు పండక ఆకలితొ అలమటిస్తున్నారు. ఇప్పటికైనా గౌరారం వాగునీల్ల వృథాగా పోకుండా అదికారులు చర్యలుచేపట్టాలని కోరుతున్నారు. వ్యవసాయం సాగుబడిపై ఆదారపడే రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు

**తెలంగాణ ఉద్యమకారునికి**

**పలువురు జన్మదిన శుభాకాంక్షలు**

*ప్రభాతవార్త ఏటూరునాగారం:*

తెలంగాణ ఉద్యమ కారుడు తుమ్మ మల్లారెడ్డి జన్మదినం సందర్భంగా బి ఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుడైన తుమ్మమల్లారెడ్డిచే కేక్ కట్ చేయించి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి హాజరై ఉద్యమకారునికి జన్మదిన శుభాకాంక్షలు



తెలియజేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో వారి పాత్రను సేవలను కొనియాడారు ముస్ముందు మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు అనంతరం తుమ్మ మల్లారెడ్డి మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని మీ ఆదరాభిమానాలు ఎల్లవేళలా నాపై ఉండాలని మీరు చూపే అభిమానం నాకు మరింత బాధ్యతను పెంచిందని పార్టీ అభివృద్ధికి ప్రజాసేవకు ఎల్లవేళలా ముందుంటానని తెలియజేశారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేశారు ఈ సందర్భంగా ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఉద్యమ కారునికి ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, పిఎసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య ,తాడూరి రఘు ,దుర్గం రమణయ్య, కోనేరు నాగేష్, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, జగదీష్, తూరం పద్మ, మెరుగు వెంకటేశ్వర్లు, ఖాత యాదగిరి, నూతి రమేష్, గండేపెల్లి నర్సయ్య, సప్పిడి రాంనర్సయ్య, వావిలాల రాంబాబు, కాళ్ల రామకృష్ణ, చంద లక్షీ ్మనారాయణ, తాళ్ల పెల్లి మోహన్, పాలకుర్తి విజయ్, పర్వతాల ఎల్లయ్య, కొండాయి చిన్ని, బట్టు రమేష్, దేపాక శ్రీరామ్, వావిలాల కిషోర్, బాస శరత్, కటుకూరి రాఖి, రాము, బట్టు రమేష్, పాల్గొనడం జరిగింది.

# ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం జరగకుండా చూడాలి

**సన్న ధాన్యాన్ని తరుగు**

**లేకుండా తీసుకోవాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి**

**కార్యవర్గ సభ్యుడు**

**తుమ్మల వెంకటరెడ్డి**

*గోవిందరావుపేట: ప్రభాతవార్త.*

ఆదివారం పసరలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలో గత 20 రోజుల నుండి వర్షాలు వడగండ్ల వానలు పడడంతో రైతులు తీవ్రంగా ఇప్పటికే నష్టపోయారు ఇటీవల మూడో తారీకు రాత్రి కురిసిన భారీ వర్షాలకు, వడగండ్ల వానకు ఉన్న పొలాలు కూడా దెబ్బతిన్నాయి. అంతేకాకుండా కళ్ళల్లో ఉన్న రాశులు తడిసి ముద్దయి రైతులు ఆరబెట్టుకునే అవకాశం లేకుండా నిరంతర వానల వల్ల



ఆందోళన చెందుతున్నారు .ప్రభుత్వం సన్నధాన్యం కొనుగోలు చేస్తామని 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించడంతో కొంతమంది రైతులు సన్నధాన్యం పండించారు. కానీ పండించిన ధాన్యం ఇప్పటికీ ఎవరు కొనక తడిసి రైతుల ఇబ్బంది పడుతున్నారు క్వింట ఒక్కంటికి 10 కేజీల తరగని మిల్లర్స్ చెప్పడం వల్ల రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు . ములుగు జిల్లా మిల్లర్స్ సన్న ధాన్యం తీసుకోమని మొండికేయడం వల్ల ప్రభుత్వం జిల్లా మంత్రివర్యులు ధనసరి సీతక్క జోక్యం చేసుకొని ములుగు జిల్లా మిల్లర్స్ కు ధాన్యం కేటాయించకుండా పక్క జిల్లా అయినా హన్మకొండ మిల్లులకు జిల్లాలోని రైతుల ధాన్యం పంపమని ఆదేశాలి చ్చారు .అక్కడ కూడా దొడ్డు ధాన్యం 42 కేజీలు పెట్టాలని విధిస్తున్నారు. రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది ప్రభుత్వం వెంటనే స్పందించి సన్నధాన్యం తరుగు లేకుండా తీసుకోవాలని తడిసిన ధాన్యం మొలకెత్తిన ధాన్యం అంశాలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు లేని యెడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పేర్కొన్నారు జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు పొదిల్ల చిట్టి బాబు, సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్,జిల్లా కమిటీ సభ్యులు గుండు రామస్వామి,అంబాల మురళి, ఖ్యాతం సూర్యనారాయణ, పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

# ఏజెన్సీగ్రామాల్లోపశువులకు టీకాలు!!

**వేసవిలో పశువుల పట్ల జాగ్రత్త టాకాలు వేయించి**

**వ్యాదుల నుంచి కాపాడుకోండి**

**డాక్టర్ రాజశేఖర్ ఆద్వర్యంలో పశులకు టీకాలు**

*తాడ్వాయి ప్రభాతవార్త మే 03*



మండలంలోని పలుగ్రామాలలోపశులకు టీకాలు వేస్తున్నారు డాక్టర్ రాజశేఖర్ అద్వర్యంలొ వైద్యులు సిబ్బంది గోపాలమిత్రలు నాలుగురోజులుగా గ్రామాలలో పర్యటిస్తున్నారు.మండలంలోని ఎల్లాపురం నుంచి ప్రారంబించిన టీకాల పొగ్రామం వరుసగా గ్రామాల వారిగా టీకాలు వేస్తు రైతులకు ఆవగాహన కల్పిస్తున్నారు. పశువైద్యులు ఇంటింట రైతులకు అవగాహన కల్పించుతున్నారు. వేసవిలొ వచ్చేవ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డాక్టర్ రాజశేఖర్ అద్వర్యంలొ పశువులక టీకాలు వేశారు. ప్రతీ ఇంటిలో ఉన్నటువంటి ఆవులు,ఎద్దులు,దూడలు,పాడిగేదెలు వ్యాదులు రాకుండా టీకాలు వేస్తున్నారు. వ్యాదులు సోకితె వైద్యులను సంప్రదించాలని సూచించారు. మిగతాగ్రామాల రైతులుకూడ పశువులను ఎప్పటికప్పుడు పరశీలించాలన్నారు ఈకార్యక్రమంలొ సాహయవైద్యులు రాజు, ప్రసన్నలత, శ్రీనాద్, గోపాలమిత్ర రాంబాబు తదితరులు కాటాపురం పరిదిలోని ఎనిమిది గ్రామపంచాయితీల్లొ పన్నెండు గ్రామాలలో రైతులకు చెందిన పాడిపశులకు పెద్దమొత్తంలొ టీకాలు వేసెకార్యక్రమం ముమ్మరంగా చేస్తున్నారు దీంతొ రైతులు కూడహర్షం వ్యక్తంచేస్తున్నారు. గతంలొ పశువైద్యులు లేక ఇబ్బందులు పడేది. ప్రజలు ప్రజాప్రతినిధులు వార్త దినపత్రికలో ప్రచురితమై వరుస కథనాలతొ జిల్లా ఉన్నతాదికారులు స్పందించారు. అంతేకాకుండా మంత్రిసీతక్క కృషితొ కాటాపురం పశువైద్యశాలకు పశువుల డాక్టర్ నియమించారు. దీంతొ మండలంలోని గ్రామాలవారిగా పర్యటించి వారంరోజులుగా పశులు వ్యాదుల బారిన పడకుండా టీకాలు వేస్తున్నారు.

# చిడెం సాయి ప్రకాష్ సేవలు మరువలేనివి

**వెంకటాపురం సి.ఐ బి కుమార్**

*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త*



చేయూత సేవా సంస్థ వ్యవస్థాపకులు చిడెం సాయి ప్రకాష్ సమాజానికి చేసిన సేవలు మరవలేవని వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి కుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం వెంకటాపురం మండల కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథిగృహం ఆవరణలో సాయి ప్రకాష్ సంతాప సభ నిర్వహించారు.ఈ సభకు పలువురు ప్రముఖులు,రాజకీయ పార్టీలు నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సి. ఐ.బి. కుమార్ సంతాప సభలో మాట్లాడుతూ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు, అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొని చిన్న వయసులోనే ప్రజా సేవకు అంకితమైనారని సాయి ప్రకాష్ చేసిన సేవలను కొనియాడారు. గత ఏప్రిల్ 15వ తేదీన హనుమకొండకు తన బంధువులను వైద్యశాలకు తీసుకువెళ్లి కార్ తో సహా మిస్ అయిన సాయి ప్రకాష్ దారుణ హత్యకు గురయ్యారు. ఈ సందర్భంగా సంతాప సభ ఏర్పటు చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు, చిడెం మోహన్ రావు, వెంకటాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, న చిడెం రవికుమార్ ,మాధురి,రవి లతో పాటు పలువురు పాల్గొని సంతాప సభలో సాయి ప్రకాష్ చేసిన సేవలను కొనియాడారు.

# ముదిరాజ్ ల రిజర్వేషన్ హామీని అమలు చేయాలి

**బిసిడి నుండి బీసీ ఏ లోకి మార్చాలి**

**మంత్రి సీతక్క కు వినతి పత్రం ఇచ్చిన మెపా రాష్ట్ర కమిటీ.**

**గట్టమ్మ సాక్షిగా మెపా డైరీ ఆవిష్కరణ**



*ములుగు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :* ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో, ముదిరాజులను బిసిడి నుండి బీసీ ఏ కి మారుస్తామన్న హామీనీ అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో సైతం ముదిరాజ్ ల రిజర్వేషన్ అంశాన్ని పొందుపరచడం జరిగిందనీ, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ముదిరాజ్ లను బి సి బి నుండి బిసి ఏ లోకి మార్చాలని ఈ అంశాన్ని సుప్రీం కోర్టు తీర్పు మేరకు బీసీ కమీషన్ తో చర్చించి గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి,త్వరగా పరిష్కరించి ముదిరాజ్ లకు న్యాయం చేయాలని మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదివారం నాడు ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్క కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ మేరకు మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ అంశాన్ని మంత్రి మండలితో చర్చించి గౌరవ ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేస్తామని అన్నారు. అనంతరం మంత్రి సీతక్క చేతుల మీదుగా ముదిరాజ్ ల ఆరాధ్య దైవం గట్టమ్మ తల్లి సాక్షి గా "మెపా" తెలుగు సంవత్సర డైరీ నీ ఆవిష్కరించడం సంతోషంగా ఉందని మెపా రాష్ట్ర ,జిల్లా కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర గౌరవ సలహాదారులు పులి ప్రభాకర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి బరిగేల భాస్కర్, రాష్ట్ర సాంస్కృతిక నాయకులు బుల్లెట్ వెంకన్న ( నేతి వెంకన్న), మెపా ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, ములుగు జిల్లా అధ్యక్షులు బండి రాజు, కుక్కల నాగరాజు ,ఉపాధ్యక్షులు భూమ నరేష్, శంకర్, రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి, నీరటి రాజు, సింగారపు రామకృష్ణ, వేణు లతో పాటు మెపా జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# సమాజంలో వయోవృద్ధులను చిన్నచూపు చూడకూడదు

**-అడిషనల్ కలెక్టర్ సంజన**



*చెన్నారావుపేట, మే 4, ప్రభాతవార్త*

వయసు పైబడని వయో వృద్దులను సమాజంలో చిన్నచూపు చూడకూడదని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో వయోవృద్దుల సంక్షేమ సంఘం ప్రథమ వార్షిక మహాసభ అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ముందుగా ఏడాది కాలం పాటు సంక్షేమ సంఘం చేపట్టినటువంటి వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వారు సభలో పేర్కొన్నారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు



వృద్దాప్యంలోకి రావాల్సిందే అన్నారు. అలాంటి వారికి తగిన సముచిత స్థానం కల్పించి గౌరవించడం ఎంతో మంచిదన్నారు. వారి సంక్షేమానికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. చెన్నారావుపేటలో ఇలాంటి సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం పలువురికి ఆదర్శంగా ఉందన్నారు. ప్రభుత్వాలు కూడా అందిస్తున్న సహకారాన్ని వృద్దులు వినియోగించుకోవాలన్నారు. టెస్సాన్ అధ్యక్షుడు రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి విశ్వనాథం, కోశాధికారి దయానంద్, బి.నర్సయ్య, యుగేందర్, జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, కోశాధికారి వరంగంటి కుమారస్వామి, తాళ్లపెల్లి కొమ్మాలు, వరంగంటి కొమ్మాలు, చందుల కృష్ణమూర్తి, నర్సింహచారి, గట్ల కృష్ణయ్య, కందిగోపాల్‌రెడ్డి, కుసుమ భద్రయ్య, మండల ఐలయ్య, ననుమాస స్వామి, సత్యనారాయణరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ హాల్‌టికెట్‌లో బ్లండర్‌మిస్టేక్..!

**- ఏబీవీ సెంటర్‌పై జనగామపేరు మరిచిన వైనం**

**- కేవలం కాలనీ, రోడ్ మాత్రమే నమోదు**

**- అధికారుల తప్పిదంతో సిద్దిపేటకు వెళ్లిన విద్యార్థులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము :* నేషనల్ ఎలిజిబిలిటీ, ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)నిర్వహణలో అధికారులు ఘోరతప్పిదం చేశారు. ఓ సెంటర్‌కు సంబంధించిన అడ్రస్‌లో అసలు విషయం మరిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈతప్పిదం వల్ల కొందరైతే వంద కిలోమీటర్లు దాటి మరో పట్టణానికి వెళ్లాల్సి వచ్చింది. ఈ నెల 4న ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా నీట్-2025 పరీక్షలు జరిగాయి. జనగామ జిల్లాకు సంబంధించి ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కాలేజీలో ఒకసెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో 504మంది పరీక్ష రాసేలా ఏర్పాట్లు చేశారు. ఇందులో పరీక్ష రాయాల్సిన విద్యార్థుల హాల్‌టికెట్‌లో



ఎక్కడా జనగామ పేరు పొందుపరచకపోవడం గమనార్హం. పరీక్ష సెంటర్ అడ్రస్‌లో జనగామ పేరు లేకుండా అడ్రస్‌ను చూపించారు. కేవలం గీతానగర్, సిద్దిపేట రోడ్, 506167అని మాత్రమే మెన్షన్ చేశారు. దీంతో సుదూర ప్రాంతాలకు చెందిన అనేక మంది విద్యార్థులు ఇంతకీ సెంటర్ ఎక్కడ ఉందో తెలియక ఆందోళన చెందారు. ఈ కళాశాల సిద్దిపేట రోడ్డులో జిల్లా కోర్టు పక్కన వీధిలోకి వెళ్లక మరిన్ని రెండు చిన్నగల్లీలు దాటాక ఉంటుంది. అడ్రస్ వివరంగా లేకపోవడంతో అభ్యర్థులకు కాలేజీ ఎక్కడుంటుందో అన్న విషయం తెలుసుకోవడం సవాలుగా మారింది. సిద్దిపేటకు అనుకోని ఇక హాల్ టికెట్‌లో సిద్దిపేట రోడ్, గీతానగర్ అని ఉండడంతో ముగ్గురు అభ్యర్థులు తికమకపడ్డారు. ఏకంగా సిద్దిపేటలోనే సెంటర్ ఉంది అనుకోని అక్కడి వరకు వెళ్లారు. ఉదయం 11గంటల వరకు సిద్దిపేటకు చేరుకున్నాక అసలు విషయం బయటపడింది. సిద్దిపేట ఎస్‌హెచ్‌వో ఎస్. వాసుదేవరావుకు ఈ విషయం తెలియడంతో హుటాహుటిన వారిని కారులో జనగామకు పంపించారు. దీంతో వారు సమయానికి జనగామలోని ఏబీవీ డిగ్రీ కాలేజీ సెంటర్‌కు చేరుకుని పరీక్ష రాయగలిగారు. ఎస్‌హెచ్‌వో దాతృత్వం చాటడంపై విద్యార్థులు హర్షంవ్యక్తం చేశారు.

# వెంటనే ధాన్యం కాంటాలు చేపట్టాలి

**-అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి**

*చెన్నారావుపేట, మే 4, ప్రభాతవార్త*



ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ధాన్యం కాంటాలు చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఏర్పాట్లు ఉన్నాయో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ ఇబ్బందులను అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెట్టాలని చూడటం మంచిది కాదన్నారు. ఆరు గాలం కష్టపడి సాగు చేసిన ధాన్యం సకాలంలో అమ్ముకుంటేనే రైతులకు మిగులు బాటు ఉంటుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాగానే ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ కాంటాలు వేయాలన్నారు. ప్రతి కూల వాతావరణ పరిస్థితులు ఉన్నందున ధాన్యం తడిచిపోయే ప్రమాదం ఉందన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత త్వరగా కాంటాలు పూర్తి చేయాలన్నారు. తక్షణమే అన్ని కొనుగోలు కేంద్రాలు ఈ ఆదేశాలు పాటించాలని లేని పక్షంలో చర్యలు ఉంటాయన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్ష

*జనగాము టౌన్, మే 4 ప్రభాతవార్త :* జనగామ జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్-2025 పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.నర్సయ్య తెలిపారు. ఆదివారం ఉదయం 6గంటల నుండే పోలీస్ యంత్రాంగం, 8 గంటలకు ఇన్విజిలేటర్‌లు నీట్ సెంటర్‌లకు చేరుకుని పకడ్బందీగా పరీక్ష నిర్వహణలో భాగస్వామ్యమయ్యారు. జనగామ జిల్లాలో నీట్-2025 రెండు పరీక్ష కేంద్రాలలో నిర్వహించగా మొత్తం 582మంది అభ్యర్థులకు గాను 561మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 96.39శాతం హాజరు కాగా 21మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఏబీవీ డిగ్రీ కళాశాల సెంటర్‌లో 504మంది విద్యార్థులకు గాను 485మంది విద్యార్థులు హాజరు కాగా, ఎంజెపీ పెంబర్తి సెంటర్‌లో 78మంది విద్యార్థులకు గాను 76మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.



ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 42మంది ఇన్విజిలేటర్లు, ఎంజెపీ పెంబర్తిలో 7గురు ఇన్విజిలేటర్లు ఉదయం 8గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు ఇద్దరూ సీసీకెమెరాల నిఘాలో నియమిత సమయానికి ప్రశ్నపత్రాలను తెరిచి పరీక్షహాల్ లకు పంపించినట్లు తెలిపారు. ఎన్‌టీఏ ఏర్పాటు చేసిన 6గురు బయోమెట్రీ సిబ్బంది అడ్మిట్ కార్డ్స్‌ను వెరిఫై చేయగా, మహిళా పోలీసులు అమ్మాయిలకు, మేల్ పోలీస్ అబ్బాయిల ఫ్రిస్కింగ్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. 1.30గంటలకు డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సెంటర్ గేట్ మూసి వేయడం జరిగిందని తెలిపారు. కాగా, పరీక్షా సమయానికి ఆలస్యంగా వచ్చిన పలువురు విద్యార్థినీలు వెనుతిరిగి వెళ్లిపోయారు.





వరంగల్ వార్త

# ప్రభుత్వ పథకాలపై రాజకీయం వద్దు

## లబ్ధిదారు లకుఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ నియమాల ప్రకారమే నిర్మాణాలు: మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి మే 4 ప్రభాతవార్త:

పేదలకు ఇచ్చే ప్రభుత్వ పథకాలపై రాజకీయం చేయవద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ములుగు బస్టాండ్ స్టేషన్ ప్రారంభోత్సవానికి వెళుతుండగా ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ కార్యకర్తలతో మంత్రి పొన్నం మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు పథకం లభిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం డబల్



బెడ్ రూమ్ లతో పేదవాడికి ఇవ్వకుండా రాజకీయం చేసిందని పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను పేద ప్రజలకు చేరుతాయని వీటిపై రాజకీయం చేయొద్దని హెచ్చరించారు. మొదటి విడతలో లేని లబ్ధిదారులకు రెండో విడతలో వస్తుందని ప్రతి లబ్ధిదారు పేరు గ్రామపంచాయతీలో సమాచారం ఉంటుందని ఎవరూ నిరాశ చెందవద్దనిప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు పొందుతారని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లుకి ఇచ్చే ఆర్థిక సహాయం ఐదు లక్షల రూపాయలను లోపే ప్రభుత్వ నియమాల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పంపిణీలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులైన కొలుగూరి రాజు ఆదర రవీందర్ దస్తరి కిషోర్ మడిపల్లి సదానందం మీసం మహేష్ గజ్జల సురేష్ పోగుల శ్రీకాంత్ డబ్బా శంకర్ నరేందర్ గౌడ్ పొన్నాల మురళి ప్రవీణ్ బొల్లంపల్లి ప్రకాష్ తదితర కాంగ్రెస్ కార్యకర్త పాల్గొన్నారు.

## మోడీ కి పాలాభిషేకం

భీమదేవరపల్లి మే 4 ప్రభాతవార్త:



ముల్కనూర్ లో ప్రధాని మోడీ చిత్రపటానికి బిజెపి కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. ఆదివారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలోమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం తీసుకుని చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడంలో ప్రధాని మోడీ మించిన నాయకుడు లేదని కొని ఆడారు. దేశంలో గత ప్రభుత్వ 60 ఏళ్ల అధికారంలో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణ చేపట్టకుండా బీసీ హక్కులను కాల రాశారని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్లో కూల గణన జన గణన చేపట్టేందుకు ఆమోదం చేసినందుకు ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ చిత్రపటానికి పాలాభిషేకం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పృథ్వీరాజ్ గౌడ్ జిల్లా నాయకులు ఊస కోయిల కిషన్ సిద్ధమల్ల రమేష్ దొంగల వేణు గంప సురేష్ కంకల సదానందం మహిళా మోర్చా నాయకురాలు అంబిర్ కవిత ములుగు సంపత్ అయితే సాయి తేజ దొంగల రాణా ప్రతాప్ వికాస్ వీరన్న బొల్లంపల్లి శ్యామ్ రాజేందర్ సింగం రాజేందర్ జ్ఞానేశ్వర్ అఖిల్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## నాటడం.... నరకడం

నడికూడ, మే 4ప్రభాతవార్త:



అధికారుల అవగాహనా లోపం, సమన్వయ లోపంతో ప్రభుత్వం చేపడుతున్న పనులునీరుగారిపోతున్నాయి.మండల పరిధిలో అక్కడక్కవిద్యుత్ లైన్ల కిందనే హరితహారం మొక్కలు కనపడుతున్నాయి. ఆ మొక్కలు పెరిగాక విద్యుత్ లైన్ లకు అంతరాయం కలగకుండా పెరిగిన చెట్లు నరికివేతకు గురవుతున్నాయి. రాష్ట్రంలో అటవీ శాతాన్ని పెంచేందుకు హరితహారం కార్యక్రమంలో రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటడం జరుగుతుంది. ఇందుకోసం గ్రామాల్లో నర్సరీలను ఏర్పాటు చేసి అందులో మొక్కలను పెంచి ఆ మొక్కలను హరితహారం కార్యక్రమం ద్వారా, ఉపాధి పనుల కింద రోడ్ల కు ఇరువైపులా మొక్కలు నాటడం జరుగుతుంది. నాటిన మొక్కలు ఎదిగేందుకు నీరు పట్టి అవి పెరిగే వరకు ప్రభుత్వం లక్షల్లో ఖర్చు చేస్తుంది. ఈ మొక్కలను నాటే చోట్లను గుర్తించకుండా ఖాళీ ఉన్న చోట నాటుతున్నారనే ఆరోపణలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి.విద్యుత్ లైన్ల కింద మొక్కలు నాటుతున్నారో,మొక్కలు నాటినాక విద్యుత్ లైన్ లు వేస్తున్నారో తెలియదు గాని అధికారుల మధ్య సమన్వయ లోపంతో ప్రజాధనాన్ని మాత్రం వృధా చేస్తున్నారనే విమర్శలు ప్రజల నుండి వినబడుతున్నాయి. ఒక శాఖ అధికారులు మొక్కలు నాటితే మరో శాఖ అధికారులు తొలగించడం జరుగుతుంది. మొక్కలు నాటామా లెక్కలు చూపమా అన్న చందంగా ఒక శాఖ అధికారులు, విద్యుత్తు లైనుకు అంతరాయం కలగకుండా ఉండేందుకు మరో శాఖ అధికారులు వాటిని తొలగించడం జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు. ఇలా అధికారుల అవగాహన లేని పనులతో ప్రజాధనం వృధా అవుతుందని ప్రజలు వాపోతున్నారు.

## మెడికవర్ హాస్పిటల్ లో ఆధునిక వైద్య పరిజ్ఞానంపై మెగా సిఎంఈ కార్యక్రమం

మే 04, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :




మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ వారి మెగా కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సి ఎం ఈ) కార్యక్రమాన్ని ఆదివారం నగరంలోని హంటర్ రోడ్ లో గల కోడం కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్య నిపుణులు, స్పెషలిస్టులు మరియు వైద్య రంగంలో పనిచేస్తున్నవారు హాజరై, వైద్య రంగంలో తాజా అభివృద్ధులు, ఆధునిక సాంకేతికతలపై తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ఆక్యూట్ స్ట్రోక్ ప్రోటోకాల్స్, పల్మనాలజీలో క్రయోథెరపీ, రోబోటిక్ హృదయ శస్త్ర చికిత్స, సెప్సిస్ మేనేజ్‌మెంట్ వంటి ముఖ్యమైన అంశాలపై విశేషమైన సెషన్లు నిర్వహించారు. ఈ సెషన్లలో నిపుణులు తమ క్లినికల్ అనుభవాలను పంచుకున్నారు. మెడికవర్ హాస్పిటల్స్, నిరంతర వైద్య విద్య మరియు ఉత్తమ ఆరోగ్య సేవలందించడంలో తన కట్టుబాటును మరోసారి నిరూపించుకుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షఫీ, కార్డియాలజిస్ట్, డాక్టర్ ఆర్ శ్రావణ్, కార్డియాలజిస్ట్, డాక్టర్ సునీల్, సర్జికల్ గ్యాస్ట్రో, డాక్టర్ ప్రదీప్ విట్ట, న్యూరో సర్జన్, డాక్టర్ పూర్ణచంద్, పల్మలోజిస్ట్, డాక్టర్ లక్ష్మి దీపక్ నాగూర్, క్రిటికల్ కేర్,డాక్టర్ కే నాగార్జున రెడ్డి, ఐఎం అధ్యక్షుడు డాక్టర్ అల్లాడి సృజన్, కన్సల్టెంట్ కార్డియోథోరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జన్ ఇక ప్రియాంక, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మహేష్ డిగ్లోకర్, మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా, మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ చట్టం గురించి ప్రజలకు వివరించాలి

### కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు విజ్ఞప్తి చేసిన సీనియర్ నాయకులు మల్లారెడ్డి

నడికూడ, మే 4,ప్రభాతవార్త :



నడికూడ మండల వివిధ గ్రామాలలో జరిగే భూభారతి రెవెన్యూ సదస్సులకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూభారతి చట్టాన్ని ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ చట్టం పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవతో భూభారత చట్టం అమలు పైలెట్ ప్రాజెక్టుగా హనుమకొండ జిల్లాలో నడికూడ మండలంను ఎంపిక చేయడం జరిగిందన్నారు. 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు గ్రామాల్లో జరిగే భూభారతి సమావేశాలు ఆర్డీవో, ఎమ్మార్వో, ఆర్ ఐ,ఉన్నత అధికారులతో ఏర్పాటు జరుగుతుందన్నారు. కాబట్టి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై భూభారతి చట్టం గురించి ప్రజలకు వివరిస్తూ చైతన్య పరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందరిమ్మ ఇండ్ల మంజూరు

-దశల వారీగా ఇండ్లు లేని వారందరికి ఇండ్ల నిర్మాణాలు

-అనర్హులకు ఇల్లు మంజూరు అయితే వేటు తప్పదు..

-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు

కాటారం, మే 4, ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమకు గూడు సౌకర్యం



కోసం గృహాలు మంజూరు చేయాలని ఇతర సమస్యల పైన ప్రజలు మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా మంత్రివర్యులు శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. దశల వారీగా ఇల్లు లేని వారందరికీ ఇళ్ల నిర్మాణం చేపడతామని ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లేదని ప్రజలకు భరోసా కల్పించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరికి గృహాలు మంజూరు కావని అనర్హులకు ఇల్లు మంజూరు అయితే వేటు వేస్తామని శ్రీధర్‌బాబు తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన అన్ని విభాగాల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఆంగ్ల విభాగంలో స్వాతికి డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, మే 4 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ ఆంగ్ల విభాగ పరిశోధకురాలు ఎస్. స్వాతి కి విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ ఆచార్య కట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ ఎస్.స్వాతి " సఫరింగ్ అండ్ ప్రొటెస్ట్ ఇన్ సెలెక్ట్ నోవల్స్ ఆఫ్ గీతా హరిహరన్ అండ్ అనిత నాయర్" అనే అంశంపై విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ బి. దీపాజ్యోతి పర్యవేక్షణలో పూర్తి చేశారు. హనంకొండకు చెందినా డాక్టర్ ఎస్.స్వాతి కాకతీయ విశ్వవిద్యాలయంలో బోధనేతర ఉద్యోగినిగా పని చేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందిచారు.

# జనగామ వార్త



## చదువుల తల్లికి ఘనసత్కారం

*లింగాలఘణపురం, మే 4 ప్రభాతవార్త :*



పదో తరగతి ఫలితాలలో లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన నర్సింగ రమేష్-రజిత దంపతుల పెద్ద కుమార్తె నర్సింగ రిషిత (మోడల్ స్కూల్) 566 మార్కులు సాధించి లింగాలఘనపూర్ మండలంలో ప్రథమ స్థానంలో నిలవడంతోకాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా నాయకులు దామెర నాగరాజు, కొయ్యడ రామచంద్రం వారిని అభినందించారు. చదువులో మరింత ముందుకు వెళ్లాలని జీవితంలో అత్యున్నత స్థానాన్ని అధిరోహించి గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి (ఎలెక్టెడ్) కోండ్ర ప్రవీణ్ మాట్లాడుతూ నెల్లుట్ల గ్రామానికి చెందిన నర్సింగ రిషిత మండలంలో ప్రథమ స్థానంలో నిలవడం గొప్ప విషయం అని తాను ప్రణాళిక బద్ధంగా చదవడంతో మండలంలోని టాపర్‌గా నిలిచి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని వారిని అభినందించారు. పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమైందని ఈ సందర్భంగా రిషిత తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధపెట్టి మంచిగా గైడ్ చేయడంతోనే ఇటువంటి ఉన్నతమైన ఫలితాలను సాధించగలిగారని, ఈ సందర్భంగా వారికి, విద్యార్థిని శాలువాతో సత్కరించి స్వీట్లు పంచి అభినందనలు తెలియజేశారు. కాగా, ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సాయి కృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ నాయకులు తుపాకుల వెంకటేశం, ఎర్ర శ్రీనివాస్, నల్లఅజయ్, దామెర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల

*రఘునాథపల్లి, మే 4 ప్రభాతవార్త :*



తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీ, వెల్ది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈనెల 5 నుండి 20వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని, ఎంపికైన విద్యార్థుల జాబితా ఈనెల 26న సంస్థ నోటీసు బోర్డులో ప్రదర్శించబడుతుందని తెలిపారు. సర్టిఫికెట్ల ధృవీకరణ, ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయడం ఈనెల 27నుండి 31వ తేదీవరకు పూర్తవుతుందన్నారు. సీట్ల కేటాయింపు ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలలో మెరిట్, రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా ఉంటుందనీ ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్‌బుక్‌లు, ఇఎపిసెట్ / నీట్ కోచింగ్, కెరీర్ కౌన్సెలింగ్, బాలికలకు హాస్టల్ సౌకర్యం, మీడియా ఎంటర్‌టైన్‌మెంట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ వృత్తిపరమైన కోర్సులు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, పని గంటలకు మించి వివిధ సహపాఠ్య కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఒక ఉన్నత సంస్థలో భాగమయ్యే అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, మే 4 ప్రభాతవార్త :*

వేసవి తాపం రోజు రోజుకి పెరిగిపోతున్న వేళ ఎక్కువగా ఇబ్బంది పెట్టే సమస్య వడదెబ్బ... అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత కారణంగా బయటపనికి వెళ్లే వారే కాక, ఇంట్లో ఉండే వృద్ధులు, చిన్నారులు కూడా వడదెబ్బకు గురయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని, ఈ నేపథ్యంలో తగిన జాగ్రత్తలు పాటిస్తే వడదెబ్బ తగలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వడదెబ్బకు గురైనప్పుడు సరైన చర్యలు తీసుకోకపోతే ప్రాణాలు కూడా కోల్పోయే అవకాశం ఉంటుందని, ఈ క్రమంలో శరీరానికి తగినంత నీరు అందించడం, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించడం, మధ్యాహ్న వేళలో బయటకు వెళ్లకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో వెళ్ళాల్సి వస్తే గొడుగు వెంట తీసుకువెళ్ళడం, ముఖానికి, తలకు స్కార్ఫ్, టోపీ పెట్టుకోవడం, వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించి చికిత్స సకాలంలో తీసుకోవాలని కోరారు.



**- వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు..:**

శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలి, వేసవిలో శరీరానికి తగినంత నీరు అందించడం చాలా అవసరం, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి, ముఖ్యంగా చల్లటి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం, పండ్ల రసాలు వంటివి సేవించాలన్నారు. అలాగే వేసవిలో వదులుగా ఉండే వస్త్రాలను ధరించడం మంచిదని, రంగుల దుస్తులను ధరించడం వల్ల సూర్య రశ్మి శరీరంపై ఎక్కువ ప్రభావం చూపుతుందన్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి వడదెబ్బ లక్షణాలు (తలనొప్పి, విరోచనాలు, మైకం, అధిక జ్వరం, తల తిప్పడం, స్పృహ కోల్పోవడం) కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు. చిన్నారులు, వృద్ధులపై ప్రత్యేక శ్ర ద్ధపిల్లలు, వృద్ధులు ఎండలో ఎక్కువ సేపు ఉండకూడదని, వీలైనంత వరకు ఇంట్లోనే ఉంచడం మంచిదని తెలిపారు. మందులు సక్రమంగా ఉపయోగించాలని, ఏదైనా మందులు తీసుకుంటున్నట్లయితే వైద్యుడి సూచనల ప్రకారం మందులు తీసుకోవడం శ్రేయస్కరం అని తెలియచేశారు..

# రోడ్డు ప్రమాదంలో మాజీసర్పంచ్ మృతి

*రఘునాథపల్లి, మే 4 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచి ముప్పిడి యాదగిరిని ఆదివారం సాయంత్రం టోల్ ప్లాజా సమీపంలో టాటాఏస్ వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన జనగామ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్సకోసం హన్మకొండకు తరలిస్తుండగా మృతి చెందారు. సంఘటన స్థలానికి రఘునాథపల్లి ఎస్ఐ నరేష్ యాదవ్ వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు యాదగిరికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.



# వేసవి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకోసం వేసవి శిక్షణతరగతు లను నిర్వహిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఒకప్రకటన లో తెలిపారు. కేజీబీవీ జనగామలో రెసిడెన్షియల్ మోడ్‌లో సమ్మర్ క్యాంపు సోమవారం ప్రారంభమవుతుందన్నారు. ఈ నెల5 సోమవారం నుండి 20వ తేదీవరకు 15రోజుల పాటు ఈ క్యాంపు ఉంటుందన్నారు. కేజీబీవీ చౌడారంలో మే 5వ తేదీన ప్రారంభమవుతున్న నివాస వేసవికాల శిబిరం బాలికల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, 6వ తరగతి నుండి 11వ తరగతి వరకు చదువుతున్న బాలికలు ఈ శిబిరంలో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. 15రోజుల పాటు జరిగే ఈ శిబిరంవల్ల ఆనందాన్ని కలిగించడమే కాకుండా, నృత్యం, సంగీతం, క్రీడలు, యోగా, స్పీడ్ మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి కార్యాచరణల్లో పాల్గొనేందుకు చక్కటి అవకాశామన్నారు. నిపుణులైన సిబ్బందితో, ప సంరక్షకుల పర్యవేక్షణలో, స్నేహపూర్వక వాతావరణంలో క్యాంపు నిర్వహణ ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న రంగాలలో ఎదగాలని కోరుకునే బాలికలు, ప్రభుత్వం ద్వారా ద్వారా అందించబడుతున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్యాంపు కోఆర్డినేటర్స్‌గా డి.రాణి, రజిత కేజీబీవీ ప్రత్యేక అధికారిణులను నియమించామని, క్యాంప్‌లో ఎస్ఓలు పీఈటీలు, సీఆర్‌టీలు పీజీసీఆర్‌టీ లు, నైట్ వాచ్ వుమన్‌లు నైట్ డ్యూటీలో కూడా వుంటారన్నారు.

**- 8నుంచి యంగ్ ఇండియా వేసవి శిబిరాలు..:** విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలను, సృజనాత్మకత నైపుణ్యాలను గుర్తించి వాటికి పదును పెట్టడమే లక్ష్యంగా తొలిసారిగా రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలలో "యంగ్ ఇండియా వేసవి శిక్షణ శిబిరాల"ను నిర్వహించ తలపెట్టిందని, అందుకనుగుణంగా ఈనెల 8నుంచి జిల్లాలో 72ఉన్నత, 9ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించేలా వివిధ అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారన్నారు.



**- రోజు 3 గం.లు..15 రోజుల శిక్షణ..:** 6నుంచి 17ఏళ్ల లోపు ఉన్న బాలబాలికలకు ఈనెల 8నుండి 25తేదీ వరకు 15రోజులపాటు ఉదయం 8గం.ల నుంచి 11గం.ల వరకు శిక్షణ అందించనున్నారని, ఎంపిక చేయబడిన పాఠశాల ఆవాస ప్రాంతంలోని అందరు పిల్లలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ శిబిరాల్లో చేరి తర్ఫీదు పొందవచ్చునన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయుడు ప్రతీరోజు ఈ శిబిరాలను దగ్గరుండి పర్యవేక్షిస్తారన్నారు.

**- వివిధ అంశాలపై శిక్షణ..:** పిల్లల ఆసక్తికనుగుణంగా కుట్లు, అల్లికలు, ఇండోర్ గేమ్స్, బొమ్మలు తయారు చేయడం, చిత్ర లేఖనం, డ్యాన్స్, సంగీతం, డ్రమ్స్ వాయించడం, పాటలు పాడడం, ఏకపాత్రాభినయం, మిమిక్రీ, స్కిట్స్, మైమ్, యాంకరింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, వేదిక్ గణితం, మౌలిక కంప్యూటర్ పరిజ్ఞానం, కథలు చెప్పడం, రాయడం, చేతిరాత అభివృద్ధి పరుచుకోవడం, వ్యక్తిత్వ వికాసం, సైన్స్‌ఎగ్జిబిట్స్ తయారు చేయడం, సామాజిక సేవ, తెలంగాణ సాంప్రదాయ కళలపై శిక్షణ ఇవ్వనున్నారన్నారు. గ్రామాల్లో స్థానికంగా ఉన్న వనరుల దృష్ట్యా ఆయా అంశాలను ఎంపిక చేస్తారన్నారు.

**- శిక్షకుల నియామకం..:** ప్రతి 25మంది విద్యార్థులకు ఒక ఇన్స్ట్రక్టర్‌ను నియమించామని, ప్రతి రోజూ విద్యార్థులకు అల్పాహారం, ఆరోగ్యకరమైన స్నాక్స్, విద్యార్థులకు అవసరమయ్యే అభ్యసన సామగ్రి అందుబాటులో ఉంటుందన్నారు.

**-విద్యార్థుల నమోదు పెంచి వేసవి శిబిరాలను విజయవంతం చేయాలి..:** జిల్లాల్లో 81 పాఠశాలలను వేసవి శిక్షణ శిబిరాల ఏర్పాటుకు ఎంపిక చేశామని, విద్యార్థుల హాజరును ప్రధానోపాధ్యాయులు నిత్యం ఉదయం 8.30లోగా ఆన్‌లైన్ స్ప్రెడ్ షీట్లోనమోదు చేయాలన్నారు. రోజువారి కృత్యాలను వాట్స్యాప్ గ్రూప్లో పోస్టు చేయాలని, శిబిరాలకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలన్నారు.

**- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి..:** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తోందని.. అర్హులైన బాలబాలికలు ఈ శిబిరాలకు హాజరయ్యి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**- యంగ్ ఇండియా వేసవి శిబిరాల ప్రధాన లక్ష్యాలు..:** విద్యార్థులో జీవన నైపుణ్యాల పెంపుదల, సొంతంగా ఆలోచించడం, బృంద పనులను అలవాటు చేయడం, అంతర్గత నైపుణ్యా లను వెలికి తీయడం, స్వేచ్ఛ అభ్యసన ప్రక్రియల్లో పాల్గొనడం, ఆరోగ్యకర జీవనం సాగించడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, ప్రకృతిని ఆస్వాదించడం, ఉత్పాదక తపై అవగాహన పెంచడమే లక్ష్యం అన్నారు.

# మోడీ పాలనలో ప్రమాదపు అంచున ప్రజాస్వామ్యం

**-ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**




నర్సంపేట, మే 4, ప్రభాతవార్త

బిజెపి మోడి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదం అంచున నిలిచిందని భారత రాజ్యాంగ పరిరక్షించే దేశాన్ని కాపాడడానికి, వినాశనకర విధానాలను వ్యతిరేకిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలను సమీకరించి ఎక్కడికక్కడ పోరాటాలు చేపట్టాలని కోరారు. ఆదివారం ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో తిలోదకాలు ఇచ్చి నియంతృత్వ పోకడలతో మతం పేరుతో రాజకీయాలు చేస్తూ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజలపై భారాలు వేస్తున్నారని నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని దేశభద్రతను ప్రజలను కాపాడడం విఫలం చెందుతున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే పహెల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల దాడి అని అలాగే వ్యవసాయక దేశాన్ని కార్పొరేట్ దోపిడీ దేశంగా మార్చి వేశారని రైతుల కూలీల కార్మిక హక్కులు కాల రాశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో బిజెపి మోడి పాలన నుంచి దేశాన్ని కాపాడడానికి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంబ బాబురావు, నాగెల్లి కొంరయ్య, డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం, గాజుల వెంకటయ్య, ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ మాసుక్, ఏఐఎఫ్టిఎస్ జిల్లా నాయకుడు మార్త నాగరాజులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకుంటే మే7 నుండి సమ్మె చేస్తాం

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త



ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మే 7 నుండి నిరవధిక సమ్మె చేయబోతున్నట్లు నర్సంపేట డిపో జేఏసీ నాయకులు కొలిశెట్టి రంగయ్య, గొలనకొండ వేణు, వేముల రవి, జీకే స్వామి, లడె శ్రీకాంత్ అన్నారు. ఆదివారం వారి ఆధ్వర్యంలో అద్దె బస్సు డ్రైవర్లతో కలిసి సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లను డిపో ప్రధాన ద్వారం వద్ద ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వంలో వెంటనే విలీనం చేయాలని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడడానికి ఆర్టీసీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించామన్నారు. మహాలక్ష్మి పథకము విజయవంతం చేశామని, ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న కూడా ప్రభుత్వానికి పేరు ప్రతిష్టాలు తీసుకొని వచ్చామన్నారు. మావి గొంతెమ్మ కోర్కెలు కాదని న్యాయమైన డిమాండ్లలని అన్నారు. అందులో 90శాతం ఆర్థికపరమైన అంశాలు కాదని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు 2021 పీఆర్సీ 2025 పీఆర్సీ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పన్యా, రాజు, కొమ్మాలు, బీడీ, రాజు, యుజిస్టర్, కొమురయ్య, సురేందర్, సునీత, సుమీల, నరేష్, సంతోష్, ప్రకాష్ అద్దె బస్సు డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నెక్కొండ, మే 4, ప్రభాతవార్త

1976-77కు సంబంధించిన పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం నెక్కొండలోని శ్రీ వాసవి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని గురువులను సన్మానించారు. 49 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం అమోఘం. నాటి గురువు రాజయ్యాని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఇనుగల తమ వెంకట్ రెడ్డి, దోణికెన రాజేందర్, గుడిపూడి నవీన్ రావు, గర్నెపల్లి ప్రతాపరెడ్డి, దుర్గా స్వామి, వసంత కుమారి, ఉమాదేవి, కుమారస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త




ప్రతి విద్యార్థి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్‌లో ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని నర్సంపేట పురపాలక కమీషనర్ నాగరాజు అన్నారు. జన విజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఉచిత వేసవి శిబిరం 3వ రోజు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు అనే అంశాలపై మరియు సాంస్కృతిక భాగంలో భాగంగా నృత్యాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ శిబిరానికి విచ్చేసిన నర్సంపేట టౌన్ సిఐ రఘుపతి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఈ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలలో మూఢనమ్మకాలపై చేతబడులపై ఇతర సామాజిక అంశాలపై చైతన్యం కలిగించడంలో ఎంతో ముందుంది అన్నారు. ప్రతి పౌరుడు ఇలాంటి సామాజిక రుగ్మతలపై పోరాడే జెవివి లాంటి సంస్థలకు సహాయ సహకారాలు అందిస్తే సమాజంలో మార్పు తీసుకురావాలన్నారు. ప్రతి విద్యార్థి ఆలోచనతో కూడిన మాటలను వ్యక్తపరుస్తూ లక్ష్యాన్ని చేదించాలన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన నర్సంపేట పురపాలక కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఏ రంగంలోనైనా ధైర్యంగా అడుగు వేయాలన్నారు. మహానుభావుల అడుగుజాడల్లో నడుస్తూ మంచి పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మోహన్ రావు, జెవివి వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ సుధాకర్, జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు పెండెం భాస్కర్, నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, పత్రికా విలేకరి ఆనందరావు, గిరి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కమిటీ ఎన్నిక

నల్లబెల్లి, మే 4, ప్రభాతవార్త



బిజెపి మండల కమిటీని ఎంపిక చేయడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్ అన్నారు. మండల ఉపాధ్యక్షులుగా గుర్రపు నరేష్, సింగ్గిరెడ్డి యాదగిరి, బత్తిని కుమారస్వామి, భూక్య మైబూ, ప్రధాన కార్యదర్శులుగా గుగులోతు తిరుపతి, ఈర్ల నాగరాజు, కార్యదర్శులుగా బూర కృష్ణగౌడ్, మర్రి నాగరాజు, గుంలపుల రాజు, పున్నం కృష్ణమూర్తి, కోశాధికారిగా మురికి మనోహర్‌రావు, 23మంది మండల కార్యవర్గ సభ్యులుగా ఎంపిక అవ్వడం జరిగిందన్నారు. బిజెపి వరంగల్ జిల్లా నర్సంపేట ఇయోజకవర్గంలోని సంఘటన సంరక్షన పర్వ్‌లో భాగంగా జిల్లా అధ్యక్షులు గంట రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవుల రాణాప్రతాప్‌రెడ్డి, సూచనల మేరకు మండల కమిటిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రతి మండల కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.




## కమ్మపెల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త



మండలంలోని కమ్మపెల్లి ప్రభుత్వ పాఠశాలలో 2004-05 కు సంబంధించిన పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన నాటి ప్రధానోపాధ్యాయులు అప్పారావు హాజరై మాట్లాడారు. 20 సంవత్సరాల తర్వాత విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులను గౌరవించడం సంతోషంగా ఉందన్నారు. కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో ఉన్న అనుబంధాలను తీపి గుర్తులను నెమరేసుకున్నారు. కమ్మపల్లి ప్రభుత్వ పాఠశాలను జీవితంలో మరిచిపోలేనని ఇక్కడి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరారని అన్నారు. మీ పిల్లలను కూడా ఉన్నత చదువుల చదివిపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం పూర్వపు విద్యార్థులు అందరూ తమ యొక్క తీపి గుర్తులను అనుభవాలను అందరితో కలిసి పంచుకున్నారు. అనంతరం విద్యార్థులంతా కలిసి ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు మల్లికార్జున్, వీరయ్య, శంకర్ బాయ్, మదన్ మోహన్‌లతో పాటు పూర్వపు విద్యార్థులు ఉన్నారు.

## హమాలి కార్మికుల జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

నర్సంపేట, మే 4, ప్రభాతవార్త




హమాలి కార్మికుల జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. ఆదివారం నర్సంపేటలోని సివిల్ సప్లై హమాలీ గోదాం ప్రాంగణం యందు సివిల్ సప్లై హమాలీ కార్మికుల అధ్యక్షులు కొత్తగట్టు నరసింగం తెలంగాణ సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమక్షంలో సవవేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ మే 11వ రోజు ఉదయం 11గంటలకి ఏనుమాముల మార్కెట్ ప్రాంగణం యందు ఏర్పాటు చేసిన తెలంగాణ సివిల్ సప్లై హమాలీ కార్మికుల జిల్లా మహాసభలకు ప్రతి కార్మికుడు యూనిఫామ్‌తో పూర్తి బాధ్యతగా మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కొత్తగట్టు నరసింగం, బక్కెర కిషోర్, ముద్రబోయిన మహేందర్, మిట్టపల్లి మహేందర్, గండమల్ల యాగస్వామి, ఇప్పటి కుమారస్వామి, కావటి మల్లయ్య, రాయరాకుల సతీష్, తుప్పటి వీరస్వామి, మిట్టపల్లి వెంకటేశ్వర్లు, ఎల్లబోయిన శ్రీను, హనుమకొండ యశోద పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కబడ్డీ క్రీడాకారుడు

దుగ్గొండి, మే 4, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై మృతిచెందిన మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన గోవిందు ఉదయ్‌కుమార్(25) కుటుంబాన్ని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాంరెడ్డి రాంరెడ్డి ఆదివారం పరామర్శించారు. నాచినపల్లి స్వగ్రామంలోని ఉదయ్‌కుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఉదయ్‌కుమార్ జాతీయ స్థాయిలో కబడ్డీ క్రీడల్లో రాణించడంతో ఈ ప్రాంతానికి వన్నెతెచ్చాడు. మంచి భవిష్యత్ గల క్రీడాకారుడిగా పేరుగాంచిన ఉదయ్‌కుమార్ మృతిపట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో జాయింట్ సెక్రటరి మల్లికార్జున్, కబడ్డి మండల చైర్మన్ పుప్పాల ఎల్లన్న, వైస్ ప్రెసిడెంట్ నర్ల గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# కులగణనతో సామాజిక ఐక్యత బలపడుతుంది

భూపాలపల్లి, మే04, (ప్రభాతవార్త)

కులగణనతో దేశంలో సామాజిక ఐక్యత బలపడుతుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ఓబీసీ మోర్చా నాయకుడు కంబాల రాజయ్య ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని చేపట్టాలని నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చందుపట్ల కీర్తిరెడ్డి, నిజామాబాద్ మాజీ అధ్యక్షులు బి లక్ష్మి నరసయ్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిషిధర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగణనను చేపట్టాలని మోదీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకోవటం జరిగిందన్నారు. పారదర్శకతతో దేశ వ్యాప్తంగా కులగణన చేయటం ద్వారా రాజకీయ ప్రయోజనాల కంటే సామాజిక అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో వారి స్వార్ధ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశారని, ఇలాంటి వాటితో సమాజంలో సందేహాలు చాలా ఉన్నాయని, దేశంలోని మోదీ ప్రభుత్వం సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్న లక్ష్యంతో కులగణన చేపట్టడం జరుగుతుందన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కులగణన జరిపిన విధానం అస్తవ్యస్తంగా ఉందని, అది కేవలం రాజకీయ స్వార్ధం కోసం చేపట్టారని ఆరోపించారు. దేశ సమాజ ప్రయోజనాల కోసం మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్నం యుగదీశ్వర్, లింగంపల్లి ప్రసాదరావు, మోరె రవీందర్‌రెడ్డి, బట్టు రవి, దొంగల రాజేందర్, బుర్ర వెంకటేష్‌గౌడ్, బండి శ్రీనివాస్, మాచనేని రవీందర్, రామకృష్ణ, నవీన్‌రావు, పులుగుజ్జ రాజు, వేణుగోపాల్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, చెక్క శంకర్, నాంపల్లి కుమార్, రమేష్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.






## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భూపాలపల్లి, మే04, (ప్రభాతవార్త)

భూపాలపల్లి పట్టణంలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఏఈ విశ్వాస్‌రెడ్డి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. రామ్‌నగర్ 11కేవి ఫీడర్‌పై చెట్ల కొమ్మలు తీయుటకు, మరమ్మత్తులు చేయుటకు ఉదయం 7.30 నుండి 11 గంటల వరకు పనులు చేపట్టినందున రెడ్డికాలనీ, రాంనగర్, సుభాష్‌కాలనీ, ఎల్‌బినగర్, లక్ష్మినగర్, బస్టాండ్ ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సమకరించాలని కోరారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంకు సన్మానం

మణుగూరు, (ప్రభాతవార్త), మే 04 :

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు మండలం వాసవినగర్ వాసులు కలిశారు. మంచి నీటి సమస్య పరిష్కారం కోసం వాటర్ ట్యాంకు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే పాయంకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాసవి నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు లారీ బోల్తా

మణుగూరు, (ప్రభాతవార్త), మే 04 :

మణుగూరు మండలం రామానుజవరం గ్రామం వద్ద ఆదివారం బొగ్గు లారీ బోల్తా పడింది. మణుగూరు ఏరియా నుంచి బీటీపీఎస్‌కు వెళ్తున్న బొగ్గు లారీ రామానుజవరం గ్రామం వద్ద గేదెలు అడ్డు రావడంతో డ్రైవర్ తప్పించే క్రమంలో అదుపు తప్పి పక్కకు దూసుకెళ్లి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా సర్దార్ జలగం వెంగళరావు 103 జయంతి వేడుకలు

పాల్వంచ టౌన్, మే 4 - (ప్రభాతవార్త):



పాల్వంచ జలగం యువసేన ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర మంత్రి వర్యులు దివంగత సర్దార్ జలగం వెంగళరావు 103వ జయంతి వేడుకలను స్థానిక పూర్వ టీ స్టాల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి జలగం వెంగళరావు చేసిన కృషి ఎంతో గొప్పదని, కేంద్ర మంత్రిగా ఆయన చేసిన సేవలు అనిర్వచనీయమని, ఉమ్మడి ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ఆయన సొంతం అని అన్నారు. జిల్లాకు సింగరేణి,నవభారత్,స్పాంజ్ ఐరన్,ఐటిసి,హెవీ వాటర్ ప్లాంట్ వంటి ఎన్నో పరిశ్రమలను తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు కల్పించారని,ఎన్నో ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి ఊపిరిపోశారని, కిన్నెరసాని వంటి ప్రాజెక్టుల ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ఆయన సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఆ మహానుభావుని చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించి భవిష్యత్ తరాలను అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ జిల్లా అధ్యక్షులు మంజూర్, జమ్ముల సీతారాం రెడ్డి,కేశులాల్ నాయక్, శ్రీపాద సత్యనారాయణ, బొల్లం భాస్కర్, భాస్కర్ రావు,టైగర్ దుర్గాప్రసాద్ ,సమ్మిరెడ్డి జనార్దన్ రెడ్డి, కొండపల్లి సీతారామయ్య,అప్పల నాయుడు,కేసరి రవీందర్,మురళీకృష్ణ, బిల్లా సుజిత్,సురేష్ నాయక్, సుధాకర్, పరమేష్ పెద్దిరాజు గణేష్, సమ్మయ్య,చంద్రశేఖర్ రెడ్డి, తాజుద్దీన్, గణేష్ మహేశ్వరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చేకూరి కాశయ్య కాంస్య విగ్రహానికి నివాళులర్పించిన కొత్వాల

పాల్వంచ టౌన్, మే 4 - (ప్రభాతవార్త):

కొత్తగూడెం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దివంగత చేకూరి కాశయ్య నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నివాళులర్పించారు. ఆదివారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఏర్పాటు చేసిన చేకూరి విగ్రహానికి కొత్వాల పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా అభివృద్ధికి చేకూరి చేసిన సేవలను కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య,పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా అందిస్తాం

### మహాదేవపూర్ పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి

మహాదేవపూర్(కాటారం), మే 4, (ప్రభాతవార్త)

కురిసిన భారీ వర్షం వల్ల ఎర్ర చెరువులో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొట్టుకొని పోవడం ధాన్యం తడిసి ముద్దయిన సందర్భంగా ప్రభుత్వానికి నివేదిక అందించి ప్రతి రైతుకు నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా అందిస్తామని మహాదేవపూర్ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... గురువారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి ఎర్ర చెరువు సమీపంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో సమీప అటవీ ప్రాంతం నుండి వచ్చిన వరద వల్ల 176 మంది రైతుల వరి ధాన్యం తడిసి ముద్దయిందని, 63 మంది రైతుల వరి ధాన్యం వరదలు కొట్టుకపోవడం జరిగిందని, కొట్టుకపోయిన వరి ధాన్యం 2000 క్వింటాల్ ఉందని, ప్రాథమిక అంచనా వేయడం జరిగిందని విపత్తుపై ప్రాథమిక సహకార సంఘం ద్వారా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని వెంటనే స్పందించి మంత్రి జిల్లా కలెక్టర్ ను నష్టం జరిగిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు.వెంటనే జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మాయంక్ సింగ్ తో కలిసి వచ్చి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నష్టపోయిన రైతుల వరి ధాన్యాన్ని లెక్కించి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపరిహారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వెంటనే కొనుగోలు ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని మొలక రాకముందే మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా ఈ అకాల వర్షం కారణంగా తడిసి ముద్దయిన వరి ధాన్యాన్ని లారీలల్లో నింపి మిల్లులకు తరలించడం కొనసాగుతుందని, అకాల వర్షం భారీగా నష్టపోయిన రైతులకు మంత్రితో మాట్లాడి ఈవిపత్తుకు ప్రతి రైతుకు నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు.బిజెపి, టీఆర్ఎస్ నాయకులు తమ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ప్రకృతి విపత్తుకు ఎవరు ఏం చేయలేరని జరిగిన నష్టానికి రైతులను ఓదార్చే ప్రయత్నం చేయాలని, కావాలని మంత్రిని, అతని సోదరుని వల్లే ఈ విపత్తు జరిగినట్లు విమర్శలు చేస్తున్నారని, విమర్శలు వదిలివేసి జరిగిన నష్టానికి రైతన్నకు వెన్నుదన్నుగా నిలవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణి బాయి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వామన్ రావు, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడాల శ్రీనివాస్, కోట సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలుచేయాలి

### - సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మణుగూరు

### డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్‌రెడ్డి

మణుగూరు, (ప్రభాతవార్త), మే04 :

ప్రభుత్వం రైతుల వద్ద నుంచి నేరుగా ధాన్యం కొనుగోలుచేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలంలో కల్లాల్లో ఆరబోసిన ధాన్యంను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వడ్లను సకాలంలో ప్రభుత్వం కొనుగోలుచేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దళారులు రైతులను దోచుకుంటున్నారని అన్నారు. సన్నవడ్లు కొనుగోలుచేస్తామన్న ప్రభుత్వం ఎందుకు కొనుగోలుచేయడంలేదని ప్రశ్నించారు. సకాలంలో రైతుల వద్ద ధాన్యంను కొనుగోలు చేయకపోవడంతో వర్షానికి ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ధాన్యం కొనుగోళ్లపై దృష్టిసారించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, రవి బాబు, అంజనేయులు, వీరన్న, రామచంద్రు, శ్రీను, సత్యం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో చోరీ

మణుగూరు, (ప్రభాతవార్త), మే04 :

మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్ గ్రామంలో ఎస్కే హుస్సేన ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. దొంగలు ఇంట్లో బీరువాల్లో ఉన్న కొంత నగదుతో పాటు బంగారం, వెండి, చీరెలు, బియ్యం ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు మణుగూరు పోలీస్‌లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్స్‌ను రద్దు చేయాలి

**-సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్**




మహబూబాబాద్ టౌన్,మే4,ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం లేబర్‌కోడ్స్‌ను వెంటనే రద్దుచేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుండి పోరాడి సాదించుకున్న 29కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చిందని అవి కార్మికుల పాలిట శాపంగా మారాయన్నారు. 8గంటల పనిదినాన్ని 12గంటలకు పెంచిందని దుయ్యబట్టారు. కార్మికుల కనీస వేతనాలపై, స్కీం వర్కర్ల సమస్యలపై, అసంఘటిత కార్మికుల సమస్యలపై ఏనాడు పట్టించుకోని మోదీ ప్రభుత్వం కార్పోరేట్‌లకు మాత్రం నేటి వరకు 16లక్షల 35వేల కోట్లు మాఫీ చేసిందని విమర్శించారు. ఉద్యోగులకు ఈపిఎఫ్, పిఎఫ్ లాంటి సౌకర్యాలను ఎత్తివేస్తుందని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కూలీలు, కార్మికులు కలసి గ్రామీణ బందు నిర్వహించనున్నట్లు తెలిపారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు, రాష్ట్ర కార్మిక సంఘాలు సైతం ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని వారి కష్టం వల్లనే నేడు కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. ఆదివారం జిల్లాపార్టీ కార్యాలయంలో డిడిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయకులైనా, కార్యకర్తలైనా పార్టీని ఇబ్బంది పెట్టేవిధంగా వ్యవహరించకూడదన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని పెర్కొన్నారు. సిఫార్సుల ద్వారా నామినేటెడ్ పదవులు ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమక్షంలో సమావేశాలు నిర్వహించి అర్హతను బట్టి పదవులు కేటాయిస్తామన్నారు. కమిటీల ఏర్పాటుకు ఒక నియమావళిని రూపొందించి దానికి అనుగుణంగా కమిటీల ఏర్పాటు ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. పిసిసి అబ్జర్వర్‌లు రవళిరెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు, మండలపార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోరాహోరి పోటీల్లో రత్నశేఖర్ గెలుపు

**-కిరాణ వర్తకసంఘం జిల్లా అధ్యక్షునిగా రత్నశేఖర్**

మహబూబాబాద్ అగ్రికల్చర్,మే4,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఆదివారం కిరాణ వర్తక సంఘం ఎన్నికలు హోరాహోరిగా జరిగాయి. అధ్యక్ష పదవి పోటిల్లో నలుగురు నిలబడగా అందులో సోమ రత్నశేఖర్ ఘనవిజయం సాదించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా బద్రినాథ్, కోశాధికారిగా గుండా మధురెడ్డిలు ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సోమ రత్నశేఖర్ మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యావాదాలు తెలుపుతున్నానని అన్నారు. అదేవిధంగా మన కిరాణ వర్తకసంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషిచేస్తానన్నారు. ఎన్నికకు ముందే పోటి అని గెలిచాక అందరిని సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని అన్నారు. వర్తకసంఘ సభ్యుల అందరికి సంఘానికి సంబందించిన సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించేలా కృషిచేస్తానన్నారు. వర్తక సంఘం భవనం సర్వాంగ సుదరంగా తీర్చిదిద్దుతానన్నారు. వర్తక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగావైద్యశిబిరానికి విశేష స్పందన

గార్ల, మే4 ప్రభాతవార్త:



రావూరి నారాయణ, వరలక్ష్మీ జ్ఞాపకార్థం కుమారుడు రావూరి వెంకట్రామయ్య ఆద్వర్యంలో మండల పరిధి బుద్దారం గ్రామంలో స్తంబాద్రి ఆసుపత్రి వైద్యులు, వైద్యసిబ్బందితో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన లభించింది. ఉచిత మెగావైద్యశిభిరంలో అనుభవం కలిగిన క్యాన్సర్, న్యూరాలజీ, కార్డియాలజి, ఆర్థోపెడిక్, యూరాలజి, జనరల్ మెడిసిన్ వైద్యులు పాల్గొని రోగులకు తగిన పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతు ఉచిత మెగా వైద్యశిభిరంలో పరిసర ప్రాంతాలు, వివిధ గ్రామాల నుండి సుమారు 360మంది పాల్గొన్నట్లు, సంబందిత రోగులకు తగిన పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఉచితంగా పంపిణి చేయడం జరగిందని సుమారు 65వేల రూపాయల విలువ చేసిన మందులను ఉచితంగా సంబందిత రోగులకు అందించడం జరగిందని తెలిపారు. మద్దివంచ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్యశిభిరానికి విశేష స్పందన లభించడం అభినందనీయమని, భవిష్యత్‌లో రావూరి కుటుంబం ఆద్వర్యంలో మరిన్నీ సేవాకార్యక్రమాలు చేపడుతామని రావూరి కుటుంబ సభ్యులు ఈసందర్భంగా తెలిపారు. వైద్యులు, వైద్యసిబ్బందితో పాటు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, రిటైర్డ్ డిఎంహెచ్ఓ మాధవరావు, ఎస్ వెంకరెడ్డి, ఎలమంచిలి వెంకటేశ్వరావు, పుల్లఖండం రమేష్‌బాబు, ఆళ్ళ సాంబశివరావు, జితేందర్ అగ్రవాల్, రావూరి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఆదివారం కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొలు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బిసి వెల్ఫేర్ అధికారి నర్సింహస్వామి, సిబ్బంది శ్రీనివాస్, సాగర్, ఉప్పరసంఘం నాయకులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలి

గార్ల, మే4 ప్రభాతవార్త:



అమెరికాలోని చికాగో నగరంలో పనిగంటలు తగ్గించాలని చేసిన పోరాటంలో అమరులైన పోరాట యోదులను ఆదర్శంగా తీసుకొని కార్మిక హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి పిలుపునిచ్చారు. మేడే ఉత్సవాలలో భాగంగా మండల పరిధి ముత్తితండా గ్రామంలో సిపిఎం గ్రామశాఖ ఆద్వర్యంలో ఎర్రజెండాను ఎగురవేసి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఎందరో బలిదానాల ఫలితంగా సాధించుకున్న కార్మికుల హక్కులను కేంద్రప్రభుత్వం హరించివేస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు లేబర్‌కోడుల అమలును విరమించుకోవాలని, కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఈనెల20న దేశవ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు, అభ్యుదయ వాదులు, మేదావులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఎం జిల్లా,మండల కమిటి సభ్యులు భూక్య హరినాయక్, ఇమ్మడి గోవిందు, శాఖసభ్యులు ధరావత్ పెంట్యా, భూక్యశ్రీను, బి.కిషన్, పూల్‌సింగ్, హరిసింగ్, రవి, మంగిలాల్, హరిసింగ్, బుజ్జి, కౌసల్య, గ్రామస్తులు, మహిళలు, తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పర్వతగిరి, మే 4, ప్రభాతవార్త



పర్వతగిరి ఉన్నత పాఠశాలలో 2003-2004 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. జడ్‌పిహెచ్‌ఎస్ పర్వతగిరి ఉన్నత పాఠశాలలో ఆదివారం ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 2003-2004 విద్యా సంవత్సరంలో పదవ తరగతికి బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు ఆ విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులపై పూలు చల్లుకుంటూ వేదిక వద్దకు సాదరంగా ఆహ్వానం తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకార్థం 20వేల రూపాయల విలువ గల సౌండ్ సిస్టంను పాఠశాలకు బహుకరించారు. అదేవిధంగా సైన్స్ ల్యాబ్‌కు సంబంధించిన పరికరాలను కూడా బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల ఉపన్యాసాలు ఆటపాటలతో అట్టహాసంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు, దేవేందర్ రావు, రామబ్రహ్మాచారి, విద్యాసాగర్, సత్యనారాయణ, ఉదయలక్ష్మి, సునీత, రాధిక, పుల్లూరు సారంగపాణి, చిదురాల సంపత్, జ.మధుకర్, 2003-2004 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు సుమారు వందమంది పాల్గొన్నారు.

## అర్హులందరికి ఇంధిరమ్మఇండ్లు మంజూరు చేయండి

గార్ల, మే4 ప్రభాతవార్త:



పార్టిలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి ఇంధిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బహుజన సమాజ్ పార్టి ఇల్లందు నియోజకవర్గం అద్యక్షులు అజ్మీర వెంకన్ననాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంధిరమ్మ ఇండ్లు మంజూరులో ఏకపక్ష నిర్ణయాలతో సొంతపార్టి నాయకులకు, అనర్హులకు కెటాయించడం జరుగుతుంని ఆరోపిస్తు ఇది సరికాదన్నారు. ఇండ్లులేని నిరుపేదలకు మంజూరు చేయకుండా అనర్హులకు ప్రధాన్యత నిచ్చి మంజూరు చేస్తే ప్రజలు గతపార్టికి చెప్పిన గుణపాటమే ప్రస్తుత కాంగ్రెస్‌పార్టికి కూడ తగిన గుణపాఠం చెప్తారని, దీనికి తోడు బిఎస్పి పార్టి ఆద్వర్యంలో ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు సుదాకర్, శ్రీనివాస్, రమేష్, తదితరులున్నారు.

# ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు : ఎమ్మెల్సీ రవీందర్‌రావు

## శ్రీరామగిరిలో శ్రీసీతారామ మందిర నిర్మాణానికి భూమిపూజ

నెల్లికుదురు,మే 4, ప్రభాతవార్త

ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని,ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్సీ తక్కెళపల్లి రవీందర్‌రాదు అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో గ్రామస్థుల సంపూర్ణ సహాయ సహకారాలతో నిర్మాణ చేపడుతున్న శ్రీసీతారామ మందిర నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి మందిర నిర్మాణ స్పూర్తిప్రధాత ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు,సంధ్యారాణి దంపతులు హాజరై వారి చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శ్రీరాముని పేరుతో ముడిపడి ఉన్న శ్రీరామగిరిలో శ్రీరామ మందిర నిర్మాణం నిర్మించడం మంచి ఆలోచన విధానమని, ఈ నిర్మాణానికి కుల,మతాలకు అతీతంగా



కలిసికట్టుగా గ్రామస్తులందరూ పాలుపంచుకోవడం మంచిదని,నావంతు సహాయ సహకారాలతో పాటు ప్రభుత్వం నుండి కూడ సహకారం అందేలా చూస్తామన్నారు.మందిర నిర్మాణం హైద్రాబాద్ వాస్తుశాస్త్ర నిపుణులు పండితులు లక్ష్మినర్సింహా స్వామి,ఉపాసకులు కందకుంట్ల జ్వాల నర్సింహామూర్తి, బుచ్చమాచార్యుల వేదమంత్రోఛ్చాయల మధ్య కార్యక్రమం జరుగగా,గ్రామంలోని ఇంటింటి నుండి భక్తులు మంగళహారుతులతో తరలివచ్చిన భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు.అదేవిదంగా గ్రామానికి సైంటిస్టు,శ్రీజిపి అవెన్సు సంస్థ ఎండి చెందిన గాజుల ప్రభాకర్,కోపొండర్ నరేందర్‌లు కార్యక్రమంలో పాల్గొని మందిర గర్బాలయంలో మూలవిరాట్ విగ్రహాలను సమర్పిస్తామని తెలుపడం పట్ల గ్రామప్రజలు అభినందించారు. డా.కళాధర్‌రాజు, వివేకానంద సాంస్కృతిక కళాసమితీ అద్యక్షులు బొమ్మిడి వినోద్‌రెడ్డి,కొత్తపల్లి రాములు,మాజీ సర్పంచ్ జ్యోతిశ్రీనివాస్,మాజీ ఎంపిటీసి ఆదూరి సుభాషిణి,డొనికెన శ్రీనివాస్,కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,గ్రామపార్టీ అద్యక్షులు బెల్లి నర్సయ్య,రామగిరి ఉప్పలయ్య,నర్సింగ్ అశోక్,మల్లయ్య,పుల్లారెడ్డి,యాకిరెడ్డి,యాదగిరి, జి యాదగిరి,సమ్మయ్య,పి యాదగిరిలతోపాటు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని ప్రభుత్వ జానియర్ కళాశాలలో 200507 సంవత్సరంలో చదివిన ఇంటర్ విద్యార్థులు కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ప్రిన్సిపాల్ వెంకటస్వామి పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, పూర్వ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమం చేయడం ద్వారా స్నేహాభావం బలపడుతుందని, పూర్వ విద్యార్థులు ఎల్లప్పుడూ కలిసి ఉండాలని, కష్టసుఖాల్లో పలుపంచుకోవాలని అన్నారు. అలాగే ఈ సంవత్సరం ఈ కళాశాల నుండి ఇంటర్ లో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం వెంకటేశ్వర్లు, వెంకన్న, సమ్మయ్య, నాగేందర్ మరియు పూర్వ విద్యార్థులు రాజేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఇసుక జోరుపట్టించుకోని అధికారులు

నర్సింహులపేట,మే 4, ప్రభాత వార్త



ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలించవద్దని నిబంధనలు ఉన్నప్పటికీ మండలంలో ప్రభుత్వ నిబంధన తుంగలో తొక్కి మండలంలోని ఆకేరువాకు ప్రాంతమైన కౌసల్యాదేపల్లి రామన్నగూడెం అక్కిరాల గ్రామాల నుండి ఇసుక జోరుగా కొనసాగుతుంది ఇసుకను నియంత్రించే సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో తమ ఇష్టానుసారం రాత్రి తేడా అనేది లేకుండా జోరుగా ఇసుకను తరలిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆఖీరు వాగు ప్రాంతం నుండి ఇసుకను తరలించకుండా అడ్డుకోవాలని రైతులు వాపోతున్నారుఅనుమతులు లేకుండా ఇసుకను తలిస్తే కేసులు నమోదు చేస్తున్నాంతాసిల్దార్ నాగరాజుమండలంలోని ఆకీరు వాగు ప్రాంతం నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని తాసిల్దార్ చప్పిడి నాగరాజు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అనుమతి పత్రాలు ఉంటే తప్ప ఇసుకను తరలించరాదని మండలంలోని ఇసుకను తరలించే ప్రాంతంలో రెండు చెక్కు పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని చెక్పోస్టులతో పాటు రెండు మొబైల్ టీం ద్వారా ఇసుకను అరికట్టేందుకు కట్టడి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

# ఐటీడీఏ ఎస్డిసి కోర్టు ఉత్తర్వులు అమలు చేయని అధికారులు

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,

1/70 చట్టాన్ని ఉల్లంఘించి భూ కబ్జా చేసిన గిరిజనేతరురాలికి వత్తాసు పలుకుతూ అధికారులు అండగా నిలబడుతున్నారనిఆదివాసీ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి శమంతకమణి అన్నారు.ఏటూరునాగారం మండలం ఆకులవారి ఘనపురం రెవెన్యూ సర్వే నెంబరు 209లో అక్రమంగా వలస వచ్చిన గిరిజనేతర మహిళా తనకున్న పలుకుబడితో ఏజెన్సీలో గల చట్టాలకు విరుద్ధంగా 1/70 చట్టాన్ని ఉల్లంఘించి ఏదేచ్ఛగా భూ కబ్జా చేసి ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నదన్నారు. ఇప్పటికే ఆమె చేసిన భూకబ్జా మీద స్థానిక ఐ.టి.డి.ఏ ఎస్డిసి కోర్టు నందు ఆమెను అట్టి భూమి నుండి ఖాళీ చేయించమని ఆమెకు వ్యతిరేకంగా తీర్పు 2021లో వచ్చినప్పటికీ స్థానిక తహాసిల్దార్ అట్టి కోర్టు ఉత్తర్వులను దిక్కరిస్తూ గిరిజనేతర మహిళపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. పైగా ఇట్టి మహిళ స్థానికంగా పక్కన ఉన్నటువంటి ఆదివాసి మహిళలపై ఇప్పటికే స్థానిక పోలీస్ స్టేషన్లో అధికారులను మచ్చిక చేసుకుని ఇరవైకి పైగా అక్రమ కేసులు పెట్టించి వేధింపులకు గురి చేస్తున్నదన్నారు.స్థానిక అధికారులు కూడా చట్ట వ్యతిరేకంగా భూ కబ్జాకు పాల్పడిన సదరు గిరిజనేతర మహిళపై కాకుండా చట్టం ద్వారా హక్కులు సంక్రమించిన గిరిజనులపై అక్రమ కేసులు పెడుతూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ దొంగతనాల కేసులు,బైండోవర్ కేసులు పెడుతూ వేధిస్తున్నారని అన్నారు. అధికారులు చట్టం ప్రకారం పనిచేసి కబ్జా చేసిన మహిళను మా ప్రాంతం నుండి ఖాళీ చేయిస్తే మాకు ఆమెతో ఎలాంటి ఘర్షణ ఉండదు కదా అని అధికారులను నిలదీస్తే ఐ.టీ.డీ.ఏ పిఓ కల్పించుకొని గిరిజనేతర మహిళ జోలికి మీరు వెళ్ళకూడదు వెళితే మీ మీద కేసులు పెట్టే హక్కు పోలీసులకు ఉందని ఒక ఐఎఎస్ అధికారిగా మాట్లాడటం ఏమిటని అన్నారు.అలాగే ఐ.టీ.డీ.ఏ ఎస్.డి. సి కోర్ట్ ఉత్తర్వులను అమలు చేయమని ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వాటిని బుట్ట దాఖలు చేస్తూ మా చట్టాలను అమలు చేయకుండా మాకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు.ఏజెన్సీ మెజిస్ట్రేట్ అయినా, లా అండ్ ఆర్డర్ తన కంట్రోల్లో ఉన్న కూడా ఐ.టి.డి.ఏ పి.ఓ భూమి వివాదాలలో గిరిజనులపై అనేక అక్రమ కేసులు నమోదవుతున్న గిరిజనేతరులకు అండగా నిలబడుతూ చట్టాలను అమలు చేయాలని ప్రశ్నించిన గిరిజనులపై కేసులు నమోదు చేయమని పోలీసులకు హుకుం జారీ చేస్తున్నారని అన్నారు. చట్టాలకి వ్యతిరేకంగా పని చేసి గిరిజనేతరులకు సపోర్ట్ చేస్తే ఊరుకునేది లేదని గిరిజన ప్రాంతంలో పని చేయడం ఇష్టం లేకపోతే వెళ్ళిపోవాలని, అదే స్థానంలో ఆదివాసులకు పని చేసే అధికారి వస్తారని, ఇప్పటికైనా జయంతి అనంతలక్ష్మి నీ వెంటనే ప్రభుత్వ భూమిలో నుండి ఖాళీ చేయించకుండా, గిరిజనేతరులకు వత్తాసు పలికితే ఇక మీద అన్ని ఆదివాసీ సంఘాలతో త్వరలో ఐటీడీఏ ను ముట్టడిస్తామని అన్నారు.



# తొర్రూరు వార్త

## బైక్‌పార్కింగ్‌లపై షాపు నిర్వాహకులకు పోలీసుల హెచ్చరిక

### వార్తకు స్పందన

నెల్లికుదురు,మే 4, ప్రభాతవార్త



ఇటీవల వార్త పత్రికలో వచ్చిన 'నడిరొడ్డుపై బైక్ పార్కింగ్‌లు' ఇబ్బందులు పడ్తున్న బారీ వాహానాలు అనే కథనానికి స్పందించిన ఎస్సై చిర్ర రమేష్‌బాబు ఆదివారం షాపుల ఎదుట బైక్‌పార్కింగ్‌లు చేస్తున్న షాపుల నిర్వాహాకులు హెచ్చరికలు జారీ చేశారు.ఈ సందర్భంగా టీస్టాల్ యజమాని ఉపేందర్‌రెడ్డిని పిలిచి మీ షాపు ముందు రొడ్డుపైకి వచ్చే విదంగా ఏలాంటి వాహానాలు,బైక్‌లు పార్కింగ్‌లు చేయకుండా చూసుకోవాలని లేని యేడల తదితరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.టీస్టాల్‌తోపాటు పాన్‌షాపు,రాజస్దాన్ టీస్దాల్,కిరాణం షాపుల ముందు బైక్‌పార్కింగ్‌లు చేసుకోవాలని.అంతేగాని రొడ్డుపైకి వచ్చే విదంగా పార్కింగ్‌లు చేస్తే చర్యలు తీసుకుంటామని,భస్టాండ్ పరిసరాలు సిసి నిఘాలో ఉన్నాయనే విషయాన్ని గమనించి పార్కింగ్ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అయా షాపుల నిర్వాహాకులను హెచ్చరించారు.

# కొనగోలు కేంద్రాల్లో.. ధాన్యం బస్తాలు మాయం

చిన్నగూడూరు,మే4,ప్రభాతవార్త



చిన్నగూడూరు మండలకేంద్రంలోని ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రంలో బస్తాలు మాయమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే రైతు బానోత్ వీరన్న ఐకేపిలో ధాన్యం పొయగా 22రోజుల తర్వాత ఏప్రిల్ 25న ధాన్యం కాంటా అయింది. కాంటా కాగా 116బస్తాలకు హమాలీ చార్జీ కూడా రైతు చెల్లించాడు. ఇక్కడివరకు బాగానే ఉంది. ధాన్యం బస్తాలు మిల్లుకు వెళ్లేరోజు 116బస్తాలకు రవాణాచార్జి కింద అయ్యే బస్తాకు రూ.2చొప్పున కూడా లారీ డ్రైవర్‌కి ఇచ్చినట్లు చెప్పడం జరిగింది. ధాన్యం బస్తాలు రైస్‌మిల్లులో దిగిన తర్వాత ట్రక్‌షీట్ ఐకెపి కొనుగోలుదారులకు రాగా నిర్వహకులు రైతుకు ఫోన్ చేసి 95బస్తాలకు ఓటిపి చెప్పాలని అడగగా రైతు ఒక్కసారిగా అవాక్కయ్యాడు. నా బస్తాలు మొత్తం 116బస్తాలు అని చెప్పగా నిర్వహకుడు చిన్నగూడూరు కొనుగోలుదారులతో మాట్లాడాలని చెప్పగా రైతు చిన్నగూడూరు ఐకెపి నిర్వహకులను సంప్రదించగా నిర్వహకులు నీ బస్తాలు 95బస్తాలు అని చెప్పగా ఉదయం రైతు కొనుగోలు కేంద్రం దగ్గరికి వచ్చి హామాలీ రాసుకునే రోజువారి బుక్ చూపించినా సెంటర్ నిర్వహకులు 95బస్తాలే అని చెప్పడంతో రైతు తొటి రైతులతో కలసి ఐకెపి కొనుగోలు కేంద్రం వద్ద నిర్వహకులను నిలదీయడం జరిగింది. దాన్యం బస్తాల మాయంపై ఐకెపి కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అవకతవకలపై నిగ్గు తేల్చి మాయమైన నా దాన్యం 21బస్తాలు తిరిగి ఇప్పించాలని రైతు వేడుకుంటున్నాడు.

# బిఆర్ఎస్ నిరక్ష్యంతో సాగునీటి రంగం నిర్వీర్యం

## నది జలాల పంపిణీలో తెలంగాణకు అన్యాయం

## జిల్లాలో 80 ధాన్యాన్ని కొనుగోలు చేశాం

## సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శం

*మిర్యాలగూడ. ప్రభాతవార్త:*

టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పట్టించుకోకుండా సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేసిందని, దానిని సరి చేసి తెలంగాణకు న్యాయం జరిగే విధంగా బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 811 టిఎంసి వాటాలో తెలంగాణకు 70!! కేటాయించేలా బ్రిజేష్ కమిటీ తమ బాధని వినిపించి నీటి పంపకాలని ఉంది ఓపెన్ చేశామని రాష్ట్ర సాగునీటి, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్ పి కన్వెన్షన్ హాల్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా సాగునీటి సరఫరా, పౌరసరఫరాల శాఖ, జిల్లాలో పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులపై సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ్యులు, అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టు పై దృష్టి పెట్టి దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను నిరక్ష్యం చేసిందన్నారు. బడ్జెట్లో 23 వేల కోట్ల రూపాయలు సాగునీటి రంగానికి కేటాయించడంతోపాటు, సాగునీటి రంగాన్ని బలోపేతం చేసేందుకు 1100 మంది ఇంజనీర్లతో పాటు 1800 మంది లస్కర్ల నియామకం చేపట్టినట్టు తెలిపారు. దేశంలోనే రికార్డ్ స్థాయిలో ఖరీఫ్, రబీ సీజన్ లో 280 లక్షల మెట్రిక్ అన్నలు వరి ధాన్యం పండించిందన్నారు. యాసింగిలో సాగు చేసినా సన్న రకం ధాన్యాన్ని కూడా 500 రూపాయల బోనస్ ఇస్తామని, పండించిన పంట ప్రతి చివరి గింజ వరకు కూడా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. అనంతరం మాట్లాడిన రాష్ట్ర రోడ్డు !! భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోఎం పి, ఎమ్మెల్సీ ఎన్నికల సమయం పోను మిగిలిన కాలంలో పెండింగ్ లో ఉన్న వైద్య కళాశాలను పూర్తి చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు ప్రభుత్వచౌ క ధరల దుకాణాల ద్వారా అందించే సన్నబియ్యం పథకం తనకు ఎంతో నచ్చిందని, దీంతో పేదల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామన్నారు. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం 80!! పక్కదారి పట్టాయని, సన్న బియ్యం పథకంలో వినియోగదారులు నాలుగు రోజుల్లోనే సరుకులు తీసుకుంటున్నారన్నారు. పదేళ్లు ఫామ్ హౌస్ లో పడుకొని లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డ పెద్దమనిషి తెలంగాణకు మొదటి శత్రువు కాంగ్రెస్ పార్టీ అనడం శోచనీయమన్నారు. జిల్లాలో ఇప్పటికే 80!! ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసి సకాలంలో బిల్లులను అందించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్








రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం తదితర ప్రాంతాల నుండి ధాన్యం రవాణాను నిలువరించి జిల్లా రైతులకు న్యాయం చేయాలన్నారు. సాగునీటి శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అండ్ మేనేజ్మెంట్ క్రింద చేపట్టిన పనులను సత్వరమే పూర్తి చేసి సకాలంలో సాగునీటిని విడుదల చేయాలన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గంధ మల్ల ప్రాజెక్టు కింద భూసేకరణ పెండింగ్లో ఉందని, భూములు కోల్పోయిన రైతుల కు ధర విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పిల్లయిపల్లి ,ధర్మారెడ్డి కాల్వల పనులను వేగవంతం చేయాలని కోరారు.శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారుదేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో చింతపల్లి, కిష్టం పల్లి కింద భూసేకరణను కొనసాగుతున్నదని, నక్కలగండి రిజర్వాయర్ సెంటర్లు పూర్తి చేయాలని, కోరారు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్టేజ్ టు కు సంబంధించిన అనుమతులు వెంటనే ఇప్పించాలని అన్నారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం పాటి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతులకు నిధులు ఇస్తున్నామని తెలిపారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద కిస్టాపురం వరకు కాల్వను పొడగించాలని కోరారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ దున్నపోతుల గండి భూసేకరణను పూర్తి చేయాలని కోరారు .ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దేవరకొండ , మునుగోడు నియోజకవర్గాల లో అత్యధిక ఫ్లోరైడ్ పిడిత ప్రాంతాలను డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి నీరందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల సమీక్ష సందర్భంగా పెండింగ్లో ఉన్న భూసేకరణ, ఇతర సమస్యలకు సంబంధించి వివరణలు ఇచ్చారు. సమావేశంలో ఇరిగేషన్ ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జ, సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీ చౌహాన్, ఐ ఎన్ పి ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి కలెక్టర్లు తేజస్ నందాలాల్, హనుమంతరావు, ఆయా




## రైతు ముంగిట్లోకే శాస్త్రవేత్తలు

## కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఏ ఆర్ ఎస్ అధిపతి డాక్టర్ లింగయ్య

*త్రిపురారం. ప్రభాతవార్త:*



రైతుల శ్రేయస్సు కోసం ఆచార్య జయశంకర్ విశ్వవిద్యాలయం ప్రతిష్ట ప్రోగ్రాం పంపించిన "రైతుల ముంగిట్లోకే శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంపాస్ సాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ లింగయ్య అన్నారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 5 నుండి వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కారంతోపాటు ఆచరించవలసిన మేలైన యాజమాన్య పద్ధతులను రైతుల వద్దకే వచ్చి చర్చించేందుకు జూన్ 13 వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని తమ పరిశోధన స్థానం, స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం వివిధ విభాగాల శాస్త్రవేత్తలు, వ్యవసాయ పాలిటెక్నిక్ అధ్యాపక బృందం తో పాటు వ్యవసాయ అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి తిప్పర్తి, తిరుమలగిరి (సాగర్) త్రిపురారం, నిడమనూరు, హాలియా, మిర్యాలగూడ మండలాలలోని వివిధ గ్రామాలను సందర్శించి యూరియా వాడకాన్ని తగ్గించడం, సాగునీటి యాజమాన్య పద్ధతులు, పంట మార్పిడి, పర్యావరణ పరిరక్షణ, పురుగుల మందుల వినియోగం తదితర పలు అంశములపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

## శ్రీ కంఠ మహేశ్వర స్వామి కల్యాణోత్సవంలో

## పాల్గొన్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, మే 4 ప్రభాతవార్త*



ఆద్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెంలో నిర్వహిస్తున్న సురమాంబ సమేత శ్రీ కంఠ మహేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్టా, కల్యాణ మహోత్సవాలకు ఆదివారం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పార్లమెంట్ అభ్యర్ధి క్యామ మల్లేశం, పాల్వాయి శ్రవంతిరెడ్డిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిధులను ఘనంగా సత్కరించారు. వేడుకల్లో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవిష్కరణకు సిద్ధమైన అంబేడ్కర్ విగ్రహం

## ఈనెల 10న ముహూర్తం ఖరారు

*గూడూరు, మే 4, ప్రభాతవార్త*

గూడూరులోని బస్టాండ్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు ముహూర్తం ఖరారైంది. ఈనెల 10న ప్రముఖుల చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆరు మాసాల క్రితం చేపట్టిన కార్యాచరణ మేరకు సుమారు 12 అడుగుల ఎత్తయిన అంబేడ్కర్ నిలువెత్తు విగ్రహం సిద్ధమైంది. ఇక్కడ నాలుగు దశాబ్దాల క్రితమే అప్పటి అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని నాలుగేళ్ల క్రితం జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా తొలిగించి పక్కకు పెట్టారు. రహదారి నిర్మాణం పూర్తయిన తర్వాత సదరు కాం ట్రాక్టు కంపెనీ ఆధ్వర్యంలోనే తిరిగి అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే ఒప్పందం అమలుకు నోచుకోలేదు. దీనిపై పలు సందర్భాల్లో వెల్లువెత్తిన ఆరోపణలు, విమర్శల నేపథ్యంలో కొంత కదలిక ఏర్పడగా ఎన్‌హెచ్ అధికారుల ఆధ్వర్యంలో గద్దె నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టి అర్ధాంతరంగా వదిలేసారు. నెలల తరబడిగా ఆ పనులు ముందుకు సాగకపోవడంతో విగ్రహ ఏర్పాటుపై మళ్లీ నిర్లక్ష్యం చోటు చేసుకుంది. ఎట్టకేలకు ఆరు మాసాల క్రితం అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు కొరకు స్థానికంగా పలువురి ఆధ్వర్యంలో ఒక నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసుకొని పనులు ముందుకు కొనసాగించారు. ఎంచుకున్న ప్లాన్ ప్రకారం గద్దె నిర్మాణం చేపట్టి అంబేడ్కర్ విగ్రహాన్ని తెప్పించి పెట్టారు. అన్నీ సిద్ధం చేసిన క్రమంలో ఈనెల 10న విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టేందుకు నిర్ణయించారు. సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్, జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు హుసేన్‌నాయక్‌లతో పాటు పలువురు ప్రముఖులను ఆహ్వానించినట్లు నిర్మాణ కమిటీ ప్రతినిధులు ఆదివారం ప్రకటించారు. ఈమేరకు ఆరోజు నిర్వహించిన సమావేశంలో విగ్రహావిష్కరణ కరపత్రాలను కూడా వారు ఆవిష్కరించారు.



# ములుగు ప్రజల దశాబ్దాల కల నెరవేర్చాం

## గ్రామ గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించాం
## హైటెక్ తరహాలో ఆరు నెలలో బస్టాండ్ ఏర్పాటు చేయడానికి చర్యలు
## ములుగు లో 4.80 కోట్లతో బస్ స్టేషన్‌కి శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క

**ములుగు, మే 4, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా ప్రజల దశాబ్దాల కళ జిల్లా కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటుతో నెరవేర్చబోతున్నామని, హైటెక్ తరహాలో నూతన బస్టాండ్ ను ఆరు నెలల లోపు పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో , రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో కలిసి నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. జిల్లాకు చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గట్టమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు భారీ ర్యాలీగా జిల్లా కేంద్రానికి చేరుకోగా అభిమానులు గజమాలతో స్వాగతం



పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా పాలన ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని, తాము ఇచ్చిన హామీలను కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ 1989 లో నిర్మించగా ప్రస్తుతం బస్టాండ్ పరిస్థితి బాగాలేదని సోదరీమణి సీతక్క తెలుపగానే నూతన బస్టాండ్ నిర్మాణానికి నిధులు కేటాయించామని, మంగపేట మండలంలో 50 లక్షల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు పూర్తి అవుతున్నాయని అన్నారు. రానున్న రోజులలో మంగపేట మండల కేంద్రంలోని నూతన బస్టాండును ప్రారంభించడమే కాకుండా ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఏడు కోట్ల రూపాయలతో చేపట్టనున్న బస్ డిపో పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని వివరించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని ప్రేమనగర్ వద్ద గిరిజన యూనివర్సిటీ, సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, వైద్య కళాశాల ఉన్న కారణంగా ఎకరం స్థలంలో 45 లక్షల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి మహిళా సంఘాల వారిచే 600 బస్సులను కొనుగోలు చేసి బస్సు యజమానులుగా చేశామని, ములుగులో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టిన ప్రగతిని ప్రతినెల అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని, రాష్ట్రంలో తాము కుల గణన చేయడంతోనే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగనన చేయడానికి ముందుకు వచ్చిందని, దీనిపై కేంద్ర మంత్రులు రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ములుగు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మంత్రి సీతక్క చొరవ చూపడం అర్శించదగ్గ విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతం ఒకప్పుడు గ్రామీణ ప్రాంతంగా అనంతరం మండల ప్రాంతంగా జిల్లా ప్రాంతంగా ఏర్పడిన అనంతరం ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా ప్రభుత్వం గెజిటెడ్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ములుగు జిల్లాలో పలు ప్రాంతాలలో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు చేయడానికి నిధులు కేటాయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి నేడు రాష్ట్రంలో బీసీల పాలిట దేవుడు గా మారి 42 శాతం రిజర్వేషన్ సాధించడం గొప్ప విషయమని, జిల్లా కైంద్రాన్ని రోల్ మాడల్ గా తీర్చిదిద్దడానికి రానున్న రోజులలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ములుగు ప్రాంతం పర్యాటక ప్రాంతంగా మారడంతో ఎలాంటి పనులకైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నిధులు కేటాయిస్తున్నారని, మిస్ వరల్డ్ కార్యక్రమంలో భాగంగా సుందరిమణులు రామప్పను సందర్శించనున్న దృశ్య ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. నూతన బస్టాండు నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్మన్ రాజ్, డిప్యూటీ ఆర్ ఎం ఓ భాను కిరణ్, ఆర్డీవో వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, డిపో మేనేజర్లు జ్యోత్స్న, రవి చందర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికాతో రెవెన్యూ సదస్సులను చేపట్టాలి

## - రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

భూ భారతి చట్టాన్ని పక్కాగా అమలు చేయాలనే ఉద్దేశంతో భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ఆదేశించిందని, వీటిని అధికారులు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. ఆదివారం జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా రేపటి నుంచి చేపట్టనున్న రెవెన్యూ సదస్సుల ఏర్పాట్లు, అలాగే అధికారులు పాటించాల్సిన విధివిధానాలపై ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసీల్దార్‌లతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టులో భాగంగా రెండవ విడతగా జిల్లాలోని ఘనపూర్ మండలం ఎంపికైందని, అక్కడ రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారంకోసం గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించి, వారికి ఉన్న భూసమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకుగాను ఈనెల 5నుంచి 13వ తేదీ వరకు నిర్వహించే ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రెవెన్యూ సదస్సులను సజావుగా చేపట్టేందుకు రెండు బృందాలను ఏర్పాటు చేశామని, అందులో భాగంగా ఒక్కో బృందానికి 12 మంది చొప్పున రెవెన్యూ అధికారులను నియమించామని, ఇందుకోసం ఇద్దరు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లను పర్యవేక్షణ అధికారులుగా బాధ్యతలను అప్పగించినట్లు కలెక్టర్ వివరించారు. ఈ నేపథ్యంలో సదస్సులో బ్యానర్, తాగునీరు, తదితర కనీస మౌలిక వసతులు సమకూర్చాలని, అలాగే సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సరిపడా భూ సమస్యల వివరాల దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచుకోవాలని, భూ సమస్యల దరఖాస్తుల వివరాలను రిజిస్టర్‌లలో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు. సదస్సులు జరిగే ప్రతిరోజూ అధికారులు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. ధ్రువీకరణ పత్రం (రిసిప్ట్)లను అందజేయాలని, భూ సమస్యల దరఖాస్తులలోని వివరాలను ఆన్లైన్‌లో కూడా నమోదు చేయాలని, రోజూవారీగా నివేదికను సమర్పించాలని, ఎటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని, ఎవరైనా నిర్లక్ష్యంవహిస్తే కఠినచర్యలు తప్పవని స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు ఏదైనా సమస్యపైన దరఖాస్తు ఇచ్చేటప్పుడు దానికి సంబందించిన ఆధారాలను కూడా సమర్పిస్తే సమస్య త్వరగా పరిష్కారం అవుతుందన్నారు.

**-స్టేషన్ ఘనపూర్ మండలంలో రెవెన్యూ సదస్సుల వివరాలు..:** జిల్లా లోని స్టేషన్‌ఘనపూర్ మండలంలో రెవెన్యూ సదస్సుల వివరాలు ఇలా ఉన్నాయి.. ఈనెల 5వ తేదీన విశ్వనాథపూర్, గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో, అలాగే కొత్తపల్లి, గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో, 6వ తేదీన తానేదార్ పల్లి, గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో, అలాగే రాఘవాపూర్, గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో జరుగుతుందన్నారు. 7న నమిలిగొండ, గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో, అలాగే మీదికొండ, గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో, 8న ఘనపూర్ (స్టేషన్), రైతు వేదిక పరిధిలో, అలాగే ఛాగల్, రైతు వేదిక పరిధిలో జరుగుతుందన్నారు. 9వ తేదీన తాటికొండ, రైతు వేదిక పరిధిలో, అలాగే పామ్నూర్, గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో, 12వ తేదీన సముద్రాల, గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో, అలాగే శివునిపల్లి, జెడ్పీఎస్ఎస్ పరిధిలో, 13న ఇప్పగూడెం, గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

# మంత్రులకు స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ, బానోత్ రవి చందర్

**ములుగు, మే 4, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు గట్టమ్మ దేవాలయం వద్ద రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మర్యాదపూర్వకంగా పూల మొక్కలు ఇచ్చి సాదర స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, సీతక్క గట్టమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నర్సంపేట మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**నర్సంపేట, మే 4, ప్రభాతవార్త**



పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గల పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదివారం పరిశీలించారు. ఇటీవల అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో మార్కెట్‌లో అధికారులు, రైతులు తీసుకుంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల ప్రభావం నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు రైతులు టార్పాటిన్ కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి, పాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ధాన్యం నాణ్యత, రైతుల అవసరాలు, డబ్బు చెల్లింపులు తదితర అంశాలను పరిశీలించారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలలో ప్యాడి క్లీనర్‌లు, గన్ని బ్యాగులు, తాగునీరును అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, కార్యదర్శి జి రెడ్డి, తాహసీల్దార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో ఆర్టిస్ట్‌ను సన్మానించిన ఎమ్మెల్సీలు

**నర్సంపేట, మే 4, ప్రభాతవార్త**



ముప్పై సంవత్సరాలుగా సమాజ హితం కోరుతూ సూక్ష్మ కళాకండాల సమాజానికి సందేశాన్ని ఇస్తున్న నర్సంపేట కు చెందిన మైక్రో ఆర్టిస్ట్ శ్రీరామోజు జయకుమార్‌కు వరంగల్ నగరంలో జరుగుతున్న శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా విశిష్ట పురస్కారాన్ని ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, దాసోజు శ్రవన్‌కుమార్‌లు సన్మానించారు.